


# విజయభాను

హైదరాబాద్, సోమవారం 04-09-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 36 సంచిక : 353 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నలుగురికి పదోన్నతి..

# 9 మందికి చోటు

### మోదీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ





దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రిమండలిని పునర్వ్యవస్థీకరించారు. కొత్తగా 9 మందిని తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మరో నలుగురు సీనియర్ మంత్రులకు కేబినెట్ హోదా కల్పించారు. ఆదివారం ఉయదం 10.30 గంటలకు కొత్త మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కొత్త మంత్రులతో ప్రమాణం చేయించారు. అశ్వినికుమార్ చౌబే, గజేంద్ర సింగ్ షెకావత్, శివప్రతాప్ శుక్లా, హర్దీప్‌సింగ్‌పూరి, సత్యపాల్‌సింగ్, రాజ్‌కుమార్‌సింగ్, అల్ఫోన్స్ కన్ననంతనం, వీరేంద్రకుమార్, అనంత్‌కుమార్ హెగ్డే కొత్త మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఇప్పటికే కేంద్ర సహాయ మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్, పీయూష్ గోయల్, ముక్తార్ అబ్బాస్ నఖ్వీలకు కేబినెట్ హోదా కల్పించారు. కొత్త మంత్రులుగా ప్రమాణం చేసినవారందరికీ కీలక శాఖలు అప్పగించే అవకాశం ఉందని సమాచారం. వీరిలో హర్దీప్‌సింగ్ మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాగా, సత్యపాల్ సింగ్ ముంబయి మాజీ పోలీసు కమిషనర్. అల్ఫోన్స్ కన్ననంతనం విశ్రాంత ఐఏఎస్ అధికారి.

మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు వీలుగా ఇప్పటికే ఏడుగురు మంత్రులు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది 4 రాష్ట్రాల్లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మంత్రివర్గంలో కూర్పు చేశారు. మోదీ తన మంత్రివర్గాన్ని విస్తరించడం ఇది మూడోసారి.

**ఆ నలుగురు మంత్రులకు పదోన్నతి**

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కొత్త మంత్రులతో ప్రమాణస్వీకారం చేయించారు. కొత్తగా తొమ్మిది మంది మంత్రులతో పాటు ఇప్పటికే సహాయ

తరువాయి 2లో

### మంత్రులు శాఖలు

**పీయూష్ గోయల్**
రైల్వే, బొగ్గు శాఖ
**ధర్మేంద్ర ప్రదాన్**
పెట్రోలియం శాఖ
**ముక్తార్ అబ్బాస్ నఖ్వీ**
మైనార్టీ సంక్షేమం
**ఆర్.కె.సింగ్**
విద్యుత్ (స్వతంత్ర హోదా)
**ఆల్ఫోన్స్ కన్నన్‌తానం**
పర్యాటక (స్వతంత్ర హోదా),
ఐటీ శాఖ సహాయ మంత్రి
**హర్‌దీప్ సింగ్**
గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి
(స్వతంత్ర హోదా)
**సత్యపాల్**
మానవవనరుల అభివృద్ధి, జలవనరులు
**గజేంద్రసింగ్ షెకావత్**
వ్యవసాయం, రైతు సంక్షేమం
**అశ్విని కుమార్ చౌబే**
ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం
**అనంతకుమార్ హెగ్డే**
నైపుణ్యాభివృద్ధి శాఖ
**శివ ప్రతాప్ శుక్లా**
ఆర్థిక శాఖ సహాయ మంత్రి
**వీరేంద్రకుమార్**
**మహిళా, శిశు సంక్షేమం**
**స్మృతి ఇరానీ**
సమాచార, జౌళి శాఖ
**సురేశ్ ప్రభు**
వాణిజ్య పన్నులు

## చైనా బయల్దేరిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం మధ్యాహ్నం చైనా బయల్దేరారు. ఉదయం మంత్రి వర్గ విస్తరణ కార్యక్రమం పూర్తయ్యాక.. కొత్త మంత్రులతో సమావేశమైన అనంతరం మోదీ.. చైనా బయల్దేరి వెళ్లారు. బ్రిక్స్ సదస్సులో మోదీ ఉగ్రవాదం, సరిహద్దు సమస్యలపై సదస్సులో మాట్లాడే అవకాశం ఉందని తెలుస్తోంది. బ్రిక్స్ సదస్సు నుంచి ఫలవంతమైన, సానుకూల ఫలితాల కోసం

తరువాయి 2లో

## 'మోదీ సర్కారును ముందే హెచ్చరించా'



న్యూఢిల్లీ: నల్లధనం అణచివేతకు నరేంద్రమోదీ సర్కారు అమలుచేసిన పెద్దనోట్ల రద్దు..

తరువాయి 2లో

## వచ్చే ఏడాది దసరానాటికి లక్ష ఇండ్లు పూర్తి

- ఈ దీపావళి నుంచే విడుతల వారీగా గృహప్రవేశాలు
- ఐటీ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కే తారకరామారావు



హైదరాబాద్ : డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పథకం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మానసపుత్రికని ఐటీ, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి కే తారకరామారావు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.18 వేల కోట్లతో 2 లక్షల 28 వేల ఇండ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. వీటిలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పేదల కోసం మేడ్చల్, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో లక్ష ఇండ్లను రూ.8,501 కోట్లతో నిర్మిస్తున్నామని వివరించారు. వచ్చే ఏడాది దసరా నాటికి రాజధానిలోని పేదలకు లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని చాలెంజ్‌గా తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణం పూర్తవుతున్న ఇండ్లను విడుతలవారీగా అందచేసి, ఈ ఏడాది దీపావళి నుంచే గృహప్రవేశాలు జరుపుతామన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రాంపల్లిలో 44 ఎకరాల్లో రూ.549 కోట్ల వ్యయంతో నిర్మించే 6,264 డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయానికి రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్‌తో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. మరోవైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అంకంపాలెంలో 20 డబుల్‌బెడ్ రూం ఇండ్లను ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుతో కలిసి రోడ్లు, భవనాల శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ముండ్రాయిలో రూ.2.51 కోట్లతో నిర్మించనున్న 70 డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులకు భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు.

**డిగ్నిటీ హౌసింగ్..టౌన్‌షిప్ హంగులు**

పేదల ఇండ్లంటే ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన అని మంత్రి కేటీఆర్ చెప్పారు. రాంపల్లిలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏండ్లయినా దేశ చరిత్రలో ఎవరూ ఇలాంటి పథకం చేపట్టలేదు. పేదవాళ్లంటే చులకనగా చూసి గతంలో ఒకే గదితో తూతూమంత్రంగా నివాసయోగ్యంగా లేని విధంగా, కనీస సదుపాయాలు లేకుండా నిర్మించారు. ఒక్క గదిలోనే కుటుంబమంతా ఆత్మగౌరవాన్ని చంపుకొని బతికారు. పైగా బ్యాంకు రుణాలను చెల్లించాల్సి వచ్చేది. తెలంగాణ రాష్ట్రంలో అలా కాదు. ముఖ్యమంత్రి కేసీఆర్ విప్లవాత్మకమైన ఆలోచనతో పేదవాడికి ఇచ్చే ఇంటికి ఒక్క పైసా చెల్లించాల్సిన పనిలేదు. ప్రభుత్వమే నిర్మించి తాళాలు చేతికి అందిస్తుంది. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుంది. రాంపల్లిలో నిర్మించే ఇండ్లు చాలా విలువైనవి. పక్కనే ఇన్ఫోసిస్, సింగపూర్ టౌన్‌షిప్‌లు ఉన్నాయి. వాటికి దీటుగా హంగులతో నిర్మిస్తాం. ఒక్కో ఇంటి నిర్మాణం కోసం రూ.8.6 లక్షలను కాంట్రాక్టర్‌కు చెల్లిస్తున్నాం. ఒక్కో ఇంటి మార్కెట్ విలువ రూ.30 నుంచి 35 లక్షలు ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పేదల కోసం మేడ్చల్, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో లక్ష ఇండ్లను రూ.8,501 కోట్లతో నిర్మిస్తున్నాం. గత ప్రభుత్వాలు ఆలోచన లేకుండా వివిధ పథకాల్లో నిర్మించిన ఇండ్లు దూరంగా ఉండటం వల్ల వినియోగంలో లేవు. అవి 30 వేల వరకు ఉన్నాయి. వీటితోపాటు లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లను పేదలకు అందజేస్తాం. సింగంచెరువు ప్రాంతంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తి కావొస్తున్నది. ఈ దీపావళి నుంచి వచ్చే దసరా వరకు విడుతల వారీగా గృహ ప్రవేశాలు జరుగుతాయి. రాంపల్లిలో ఇండ్లు పూర్తయితే, కొత్త మున్సిపాలిటీ కట్టినట్టే. ఇండ్లు నిర్మించి ఊరుకోం, సూపర్ మార్కెట్లు, స్పోర్ట్స్ క్లబ్, పార్కు, పాఠశాల, దవాఖాన, శ్మశానవాటిక, అంగన్‌వాడీ వంటి సౌకర్యాలను మరో రూ.10 కోట్లు వెచ్చించైనా కల్పిస్తాం. రాంపల్లిలో నిర్మిస్తున్న 6,264 ఇండ్లలో ఎమ్మెల్యే కోరిక మేరకు 10 శాతం స్థానికులకే కేటాయిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. మిగతా చోట్ల బస్తీవాసులు ముందుకొస్తే సనత్‌నగర్, ఐడీహెచ్ కాలనీ తరహాలో ఇండ్లు నిర్మించి ఇస్తామని మంత్రి కేటీఆర్ చెప్పారు. ప్రజలు సహకరిస్తే ప్రతి బస్తీని స్లమ్‌ఫ్రీగా మారుస్తాం. గృహాల కేటాయింపుల్లో రాజకీయ జోక్యం ఉండదు.



# బళ్లారిలో మళ్లీ స్వచ్ఛ సొబగులు



బళ్లారి : కొద్దికాలంగా నిలిచిపోయిన స్వచ్ఛ సొబగులు బళ్లారి నగరంలో మళ్లీ దర్శనమిస్తున్నాయి. సెప్టెంబరు 12న ముఖ్య మంత్రి సిద్ధరామయ్య నగర పర్యటనలో భాగంగా ప్రభుత్వ మున్సిపల్ కళాశాల క్రీడా మైదానంలో బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు. దీంతో చుట్టుపక్కల ప్రహరీలకు చిత్రాలను వేయించే పనిలో జిల్లా అధికారి నిమగ్నమయ్యారు. స్థానిక అనంతపురం రహదారిలోని బళ్లారి రాఘవ కళామందిరం సమీపంలోని వాటర్ బూస్టర్ ప్రహరీకి రంగులు వేసి వాటిపై బళ్లారి చరిత్రను తెలిపే కట్టడాలు, వన్యప్రాణులు, పక్షులు, నీటి కొలను, వర్షపు నీటిని ఒడిసి పట్టే చిత్రాలు, చెక్‌డ్యాంలో నిల్వ చేసుకొని భూగర్భ జలాలు పెంచుకోవడం, భ్రూణహత్యలు తగవు, ఆడపిల్లల చదువు.. ఇంటికి వెలుగు అనే సందేశాత్మక చిత్రాలను ప్రముఖ కళాకారుడు మల్లికార్జున బృందం గీస్తోంది.

# 21న వీసీకే మహానాడు

### హాజరు కానున్న స్టాలిన్, 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులు

చెన్నై : ఈ నెల 21వ తేదీ వైఎంసీఏ మైదానంలో వీసీకే రాష్ట్రం స్వయం ప్రతిపత్తి మహానాడు జరుగుతుందని ఆ పార్టీ అధ్యక్షుడు తిరుమావళవన్ పేర్కొన్నారు. ఈ మహానాడులో స్టాలిన్, కె.వీరమణి, కాంగ్రెస్, కమ్యూనిస్ట్ ముఖ్య నేతలు పాల్గొంటారని ఒక ప్రకటనలో తెలిపారు. పుదుచ్చేరి, కర్ణాటక, కేరళ ముఖ్యమంత్రులు నారాయణస్వామి, సిద్ధరామయ్య, విజయన్‌లు హాజరయే అవకాశం ఉందని, వారిని నేరుగా వెళ్లి ఆహ్వానించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను అపహరిస్తున్న వైనంపై చర్చిస్తామన్నారు.

# 8న ఉపాధి కల్పనా శిబిరం

చెన్నై: నిరుద్యోల కోసం ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ నియామకాల కోసం ఈ నెల 8న ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెన్నై జిల్లా కలెక్టర్ అన్బుసెల్వన్ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నైలోని సాంతోమ్ జిల్లా ఉద్యోగవకాశాల కార్యా లయంలో ఈ శిబిరం జరుగుతుందన్నారు. వివిధ ప్రైవేట్ కంపెనీ లలో సేల్స్‌మ్యాన్, సేల్స్ ఎగ్జిక్యూటీవ్, మార్కెటింగ్ అసిస్టెంట్, ఆపరేటర్స్, టెలిఫోన్ ఆపరేటర్ వంటి పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఎనిమిదో తరగతి నుంచి డిప్లొమో, యూజీ, పీజీ చదివి 18- 35 సంవత్సరాల వయసున్న దీనికి అర్హులన్నారు.

## ఒరిజనల్ లైసెన్స్‌లు తప్పనిసరి

అరక్కోణం : అరక్కోణం పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు వాహన చోదకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ ఒరిజనల్ లైసెన్స్‌లను వెంట ఉంచుకోవడం తప్పని సరన్నారు. తమిళనాడు హౌసింగ్ బోర్డు విఘ్నేష్ మహల్‌లో ట్రాఫిక్ పోలీసు ఇన్‌స్పెక్టర్ గని ఆధ్వర్యంలో వాహన చోదకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరక్కోణం డీఎస్పీ కుట్రా లింగం మాట్లాడుతూ వాహన చోదకులంతా తప్పనిసరిగా ఒరిజనల్ లైసెన్స్‌లను శుక్రవారం నుంచి తమ వెంట తీసుకురావడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పని సరి చేసిందన్నారు. ఒరిజనల్ లైసెన్స్‌లు వెంట తీసుకు రాకుంటే తనిఖీల సమయంలో జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

# ఐఐటీలో ప్రారంభమైన మొక్కల పెంపకం

చెన్నై : మద్రాస్ ఐఐటీ ప్రాంగణంలో గ్రీన్ డ్రైవ్ పేరిట మొక్కలు నాటే కార్యక్రమంగా శుక్రవారం ప్రారంభమైంది. గత ఏడాది డిసెంబరులో వచ్చిన వర్ధ తుపాను, గాలులకు ఐఐటీ ప్రాంగణంలోని 650 కిపైగా చెట్లు నేల కూలాయి. దీంతో మొత్తం 1,200 మొక్కలు నాటాలని నిర్వాహకులు లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.25 లక్షలతో రెండు విడతలుగా మొక్కలు నాటనున్నామని ఐఐటీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. అలూమ్ని అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ విభాగం ప్రొఫెసర్ ఆర్.నాగరాజన్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ఒక అరుదైన అవకాశంగా పేర్కొన్నారు. అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, తమిళనాడు అగ్రికల్చరల్ యూనివర్శిటీల నుంచి తమకు మొక్కలు అందాయని, మొదటి విడతలో 600 మొక్కలు నాటామన్నారు. ఒక్కొక్క మొక్కకు రూ.2 వేల వరకు ఖర్చు అయిందన్నారు. ఇది ఒక్కొక్క చెట్టు పది అడుగుల ఎత్తు వరకు పెరుగుతుందని, దాతల పేర్లను కూడా అందరికీ తెలిసేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇంతవరకు 181 మంది దాతల నుంచి రూ. 17.4 లక్షల వరకు విరాళంగా అందిందన్నారు. గ్రీన్ డ్రైవ్ కింద 1,200 మొక్కలకుగాను 800 మొక్కలు నాటడానికి ప్రస్తుతానికి నిధులు అందాయన్నారు.

# ఆదివాసీ సంస్కృతి పరిరక్షణకు కృషి

గుణుపురం : దేశంలోనే ఆదివాసీ సంస్కృతికి ఎంతో చరిత్ర ఉందని, అందుకే ఆదివాసీలు గీసే ఇడితల్ చిత్రాలు కలకాలం జీవం పోసుకోవాలనే లక్ష్యంతో పుటాసింగిలో ఇడితల్ చిత్రాల శిక్షణ కేంద్రం ప్రారంభించినట్లు కలెక్టరు పూనంగుహ తాపస్‌కుమార్ అన్నారు. గుణుపురానికి 20 కి.మీ. దూరంలో ఉన్న పుటాసింగి లంజియా సవర అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఇడితల్ చిత్రాల శిక్షణ కేంద్రం ప్రారంభ సభలో ఆమె మాట్లాడారు. ఇడితల్ చిత్రాలు ఈ ప్రాంత గిరిజనులకు దైవంతో సమానమన్నారు. ఈ చిత్రాలు దేశరాజధాని, ఇతర దేశాలలో కూడా వేయిస్తున్నారన్నారు. అందుకే లంజియాసవరుల యువత ఈ చిత్రాలు నేర్చుకొనేందుకు, మార్కెటింగ్‌కు పూర్తి సహ కారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో గుణుపురం ఐటీడీఏ పీఓ విశ్వరంజన్ నాయక్ మాట్లాడుతూ ఈ కేంద్రం ఐటీడీఏ, లంజియా సవర అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి సారిగా 20 మంది యువకులకు శిక్షణ ఇస్తామన్నారు. తర్వాత మరో 20 మందికి శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టరు బసంతకుమార్ సాహు, ఎల్ఎస్‌డీఏ స్వతంత్ర అధికారి, గుణుపురం సంక్షేమ అధికారి సింహాచల సాహు తదితరులు పాల్గొన్నారు. చివరిగా శిక్షణకు ఎంపికైన యువతీ యువకు లకు కిట్‌లను కలెక్టరు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# వైభవంగా వేంబులి అమ్మవారి జాతర



తిరువళ్ళూరు : తిరువళ్ళూరులోని వేంబులి అమ్మ వారి ఆలయ జాతర శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. తిరు వళ్ళూరు, దాని పరిసర ప్రాంతాల్లోని ప్రజలు కుల దైవంగా ఆరాధి స్తున్న వేంబులి అమ్మవారికి ఏటా ఆవణి మాసంలో నిర్వహించే జాతర ప్రత్యేకమైంది. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో ఒక్కొక్క గ్రామం తరపున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ. శుక్రవారం జాతర ప్రారంభమైన సందర్భంగా వేకువజామున పట్టణ ప్రజల తరపున వివిధ రకాల పూలు, అభిషేక, పూజ సామగ్రితో సారెలను వూరేగింపుగా ఆల యానికి తీసుకొచ్చారు. వేంబులి అమ్మ, ఆమె సోదరి వెట్కా ళియమ్మ మూల విరాట్టులకు ప్రత్యేక అభిషేకాలు చేసి సంప్ర దాయ పూజల అనంతరం తొలి జాతర ఉత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం వెంబులి అమ్మ, వెట్కా లియమ్మ, ముత్తుమారియమ్మ, భవాని అమ్మ, పొన్నియమ్మ శిరస్సు లను ఆలయ పూజారులు వీధుల్లో వూరేగించారు. తర్వాత ఉత్సవ విగ్రహాలకు విశేష అబి. షేకాలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించిన పుష్ప పందిరిలో దేవేరులను కొలువుదీర్చి మహాహోమం నిర్వహించారు. చక్కెర పొంగళిని అమ్మవారికి నైవేద్యంగా పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.



# జ్వరాలను అదుపు చేశాం: కలెక్టర్

సేలం : సేలం జిల్లాలో జ్వరాలను పూర్తి అదుపులోకి తెచ్చామని కలెక్టర్ రోహిణి తెలిపారు. సేలం మహానగర నిర్వహణ ఆధ్వర్యంలో ఉపాధి బృందాల మహిళలకు, పాఠశాలల విద్యార్థులకు జ్వరం నియంత్రణపై శుక్రవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్ అధ్యక్షత వహించి ఏటీఎస్ దోమల ఉత్పత్తిని నియంత్రించడంపై ముంద్రించిన కరపత్రాలు పంచారు. విద్యార్థులకు, మహిళలకు నేల వేప రసం పంపిణీ చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం కర్తవ్యంగా అందరూ భావించాలని హితవు చేశారు.

# అంగన్‌వాడీ ప్రీస్కూల్ పిల్లలకు ట్యాబ్‌లు



**- నగర పరిధిలోని పాఠశాలల్లో అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సులు**
**- పురపాలకశాఖ మంత్రి నారాయణ**

ఒంగోలు : పట్టణాలు, నగరాల్లో కొత్తగా ప్రారంభించిన అంగన్‌వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లోని పిల్లలందరికీ ఉచితంగా ట్యాబ్‌లు ఇవ్వనున్నట్లు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. శుక్రవారం ఒంగోలుకు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అధునాతన పద్ధతులతో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ స్కూళ్లకు తల్లిదండ్రుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. పిల్లలకు నేర్పే రైమ్స్, పాటలు, ఆటలతో రూపొందించిన సిమ్‌కార్డులను ట్యాబ్‌లో అమర్చి పిల్లలకు ఇస్తామన్నారు. వాటిని ఇంట్లో కూడా వినియోగించవచ్చన్నారు. తల్లిదండ్రులు ఇంట్లో ట్యాబ్‌ల ద్వారా పిల్లలకు ఆటపాటలతో విద్య నేర్పించవచ్చన్నారు. నెల రోజుల్లో అన్ని పాఠశాలలకు అందించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఒంగోలులో 72 అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేసి 24 పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేరుగా పురపాలకశాఖ నుంచే..

ఒంగోలు నగర పరిధిలో ఉన్న జిల్లా పరిషత్తు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సులు ప్రారంభించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న నాలుగు ఉన్నత పాఠశాలల్లో ఈ కోర్సు అమలులో ఉందన్నారు. కొత్తగా నగర పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలకూ ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన నిధులను నేరుగా పురపాలకశాఖ నుంచి మంజూరు చేస్తామన్నారు. దశల వారీగా అన్ని పాఠశాలల్లో అమలు చేయాలనే ఆలోచన ఉందన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో పురపాలకశాఖ ఆధ్వర్యంలో ఒక జూనియర్ కళాశాల నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. నెల్లూరులో ఇప్పటికే ప్రారంభించామన్నారు. వచ్చే ఏడాది ఒంగోలులో ప్రారంభమవుతుందన్నారు. ప్రాజెక్టులో నీరు లేకపోవడం వల్ల రాష్ట్రంలో చాలా పట్టణాల్లో తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. జిల్లాలో మార్కాపురానికి రూ.అయిదు కోట్లు, గిద్దలూరుకు రూ.మూడు కోట్ల నిధులను ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు అందజేశమన్నారు. ఒంగోలుకు గుండ్లకమ్మ ద్వారా రోజుకు 7 ఎం.ఎల్.నీటిని రాబట్టుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, దాంతో సమస్య కొంత మేరకు తీరుతుందన్నారు. ఈలోపు సాగర్ నీరు వస్తుందని భావిస్తున్నామని అన్నారు. ఒంగోలు సమీపంలో కొన్ని వ్యవసాయ బోర్లను కూడా నగరంలో నీటి సరఫరాకు వినియోగిస్తున్నామని అన్నారు.

తన పర్యటనలో భాగంగా పురపాలకశాఖ మంత్రి నారాయణ నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటకృష్ణ, డీఈవో విజయభాస్కర్, అంగన్‌వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలల సమన్వయకర్త భాగ్యలక్ష్మి, మెప్మా పీడీ అన్నపూర్ణతో మాట్లాడారు. కందుకూరులో అంగన్‌వాడీ ప్రీస్కూళ్ల సంఖ్యను పెంచాలని సమన్వయకర్తను ఆదేశించారు. నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలల్లో పాఠ్యాంశ టీచర్ల కొరత లేకుండా డిప్యూటేషన్‌పై జడ్పీ పాఠశాలల నుంచి నియమించాలని డీఈవోను ఆదేశించారు. తమ పరిధిలో ఉన్న మిగులు టీచర్లను నియమిస్తామని డీఈవో మంత్రికి వివరించారు. నగరంలోని పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలని కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం మంత్రి కాకినాడకు బయలుదేరి వెళ్లారు.

## మొదటి పేజీ తరువాయి

## నలుగురికి పదోన్నతి.. 9 మందికి చోటు

మంత్రులుగా పనిచేసిన మరో నలుగురికి పదోన్నతి కల్పించారు. దీంతో సహాయమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్, పీయూష్ గోయల్, ముక్తార్ అబ్బాస్ నఖ్వీలకు కేబినెట్ హోదా లభించింది. కేబినెట్ మంత్రులుగా వీరిచేత రాష్ట్రపతి ప్రమాణం చేయించారు. మరో వైపు కొత్తగా తొమ్మిది మందిని మోదీ జట్టులోకి తీసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పాలనాపరంగా పట్టుసాధించేందుకు అనుభవం ఉన్న మాజీ ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లను మోదీ తన కేబినెట్‌లోకి తీసుకున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజల్లోకి విస్తృత్తంగా తీసుకెళ్లే దిశగా ఈ పునర్వ్యవస్థీకరణ చేపట్టారు.ఈ కేబినెట్ కూర్పులో సామాజిక సమీకరణాలను సైతం పరిగణనలోకి తీసుకున్నారు. అలాగే ఈ నలుగురు మంత్రుల పనితీరు సంతృప్తికరంగా ఉండటంతో వారిని ప్రమోట్ చేసి కేబినెట్ హోదా కల్పించినట్లు ప్రధాని కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. పలువురు మంత్రుల పనితీరు బాగా లేకపోవడంతోనే వారితో రాజీనామా చేయించారు. పార్టీ బలోపేతం, ఎన్నికల అంశాలపై భాజపా దృష్టిసారించే దిశగా ఈ మంత్రివర్గ కూర్పును చేసింది. ఇప్పటికే రాజీనామా చేసిన పాండేకు యూపీ రాష్ట్ర బాధ్యతలు అప్పగించారు. మిగతా వారికి కూడా అలాగే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. వచ్చే ఏడాది జరగనున్న 4 రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈ మంత్రివర్గపునర్వ్యవస్థీకరణ జరగనుంది.

# చైనా బయల్దేరిన ప్రధాని మోదీ

ఎదురు చూస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో పేర్కొన్నారు. గోవా బ్రిక్స్ సదస్సుద్వారా సాధించిన ఫలితాల గురించి తెలుసుకునేందుకు ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు సైతం ఆయన అందులో పేర్కొన్నారు. బ్రిక్స్ సదస్సు అనంతరం ఆయా దేశాల ప్రతినిధులతో ద్వైపాక్షిక సంబంధాల గురించి చర్చించే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు.

## 'మోదీ సర్కారును ముందే హెచ్చరించా'

పెద్దగా సత్ఫలితాలు ఇవ్వలేదని వాదన వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల పెద్దనోట్ల రద్దుకు సంబంధించిన వివరాలను వెల్లడించిన ఆర్బీఐ.. 99శాతం రద్దైన కరెన్సీ తిరిగి బ్యాంకుకు చేరిందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పెద్దనోట్ల రద్దు విషయంలో నరేంద్రమోదీ సర్కారును తాను ముందే హెచ్చరించానని, నోట్ల రద్దు వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాల కన్నా స్వల్పకాలికంగా జరిగే నష్టమే ఎక్కువ అని తాను చెప్పానని తెలిపారు. నల్లధనాన్ని వెలికితీసేందుకు ఇతర ప్రత్యామ్నాయాలను తాను సూచించానని, అయినా, ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన చెప్పారు. 'ఐ డూ వాట్ ఐ డూ: రిఫార్మ్స్, రెటొరిక్, రిజాల్వ్' పేరిట రాజన్ రాసిన పుస్తకం వచ్చేవారం విడుదల కానుంది. 2016 ఫిబ్రవరిలో పెద్దనోట్ల రద్దుపై తన అభిప్రాయం తెలుపాలని ప్రభుత్వం మౌఖికంగా కోరిందని, దీంతో ప్రభుత్వం పెద్దనోట్ల రద్దును చేపడితే.. తీసుకోవాల్సిన చర్యలు, అందుకు అనువైన సమయంపై నోట్‌ను ఆర్బీఐ సర్కారుకు సమర్పించిందని తెలిపారు. ఆర్బీఐ గవర్నర్‌గా గత ఏడాది సెప్టెంబర్ 5న తన పదవీకాలం ముగియడంతో తిరిగి షికాగో యూనివర్సిటీ బిజినెస్ స్కూల్ అధ్యాపకుడిగా రాజన్ చేరిన సంగతి తెలిసిందే. పెద్దనోట్ల రద్దు గురించి తన హయాంలోనే ప్రభుత్వం సంప్రదించినా.. నిర్ణయం తీసుకోవాలని మాత్రం తనను కోరలేదని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో 15 యార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### మార్కెటింగ్ శాఖ రాష్ట్ర కమిషనర్ శామ్యూల్ ఆనంద్



ఆదోని : రాష్ట్రవ్యాప్తంగా 15 మార్కెట్ యార్డులను ఆదర్శ మార్కెట్ యార్డులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ రాష్ట్ర కమిషనర్ శామ్యూల్ ఆనంద్ తెలిపారు. ఆయన శుక్రవారం ఆదోని యార్డు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 13 జిల్లాలో జిల్లాకు ఒక్కొటి చొప్పున యార్డును మోడల్ యార్డులుగా తీర్చిదిద్దుతామన్నారు. కర్నూలు జిల్లాలో ఆదోని యార్డును ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. 2017-18 ఏడాదికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డుల ద్వారా రూ.550 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టు కున్నామన్నారు. గతేడాది రూ.476 కోట్లు వచ్చిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలన్నదే తమ ఏకైక లక్ష్యమన్నారు. కేంద్ర... రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగ స్వామ్యంలో రాష్ట్రంలో 119 మార్కెట్ యార్డులు ఉండగా 22 యార్డులలో ఈ-నామ్ విధానం ప్రవేశ పెట్టామన్నారు. పూర్తిగా అంతర్జాల సేవల ద్వారానే వ్యాపార వ్యవహారాలు సాగుతా యన్నారు. రైతులకు సైతం అంతర్జాలం ద్వారా నగదు చెల్లింపులు చేయాలని, ఇప్పటికైతే ఇది జరగడం లేదన్నారు. మార్చి 2018 నాటికి తప్పని సరింగా వంద శాతం అంతర్జాల చెల్లింపులు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొ న్నారు. ఎక్కడికక్కడ అవసరమైన రీతిలో పనులు మంజూరు చేస్తున్నామన్నారు. అనం తరం ఆదోని యార్డులో రూ.49 లక్షలతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరా కంట్రోల్ రూంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేడీ సుధా కర్, డీడీఎం లావణ్య, ఏడీ సత్య నారా యణ చౌదరి, కార్యదర్శి రామారావు, డీఈ సుబ్బారెడ్డి, ఆదిశేషు, సుబ్బారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



దగదర్తి : వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముత్యాల రాజు సూచించారు. శుక్రవారం మనుబోలుపాడులో పర్యటించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ నలభై రోజులుగా గ్రామంలో వ్యాధులు విస్తరిస్తుంటే ఏంచేస్తున్నారని డీఎంహెచ్‌ఓ వరసుందరం , జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా.వెంకట ప్రసాద్‌లను ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామంలో గొంతు వద్ద గడ్డలతో పలువురు బాధపడుతున్నట్లు తమ దృష్టికి రావడంతో గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి వివరించారు. 32 మందికి ఈ వ్యాధి లక్షణాలు బయటపడగా 12 మందికి టీబీ ఉన్నట్లుగా గుర్తించామన్నారు. వారికి ఆరు నెలల పాటు టీబీ మందులను వైద్యసిబ్బంది పర్యవేక్షణలో ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఎక్కడా ఇంతమందికి టీబీ సోకలేదని చెప్పారు. జిల్లాలో ఒక్క దగదర్తి మండలంలోనే ఇంత మందికి టీబీ వ్యాధి రావడం గుర్తించామన్నారు. అనంతరం జరిగిన సభలో కలెక్టరు ముత్యాల రాజు మాట్లాడుతూ ప్రస్తుతం కాలాను గుణ వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. గ్రామంలోని టీబీ వ్యాధిగ్రస్థుల్లో ఎక్కువమంది మధుమేహంతో బాధపడుతున్నారన్నారు. వారంతా ఇన్‌ఫెక్షన్ కాకుండా జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. ముందుగా వారు మధుమేహ వ్యాధిని నియంత్రించుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. రాజధాని నిర్మాణ సలహా మండలి సభ్యులు మస్తాన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మందులను సక్రమంగా వాడి వ్యాధిని తగ్గించుకోవాలన్నారు. డీఎంహెచ్‌ఓ వరసుందరం మాట్లాడుతూ గ్రామంలో 12 మందికి టీబీ వ్యాధి సోకినట్లు పరీక్షల్లో తేలిందన్నారు. వీరంతా ఆరునెలల పాటు మందులు వాడాల్సి ఉంటుందన్నారు. జిల్లా క్షయ నియత్రణ అధికారి వెంకటప్రసాద్ మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్థులు బలవర్థక ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతి నాలుగో శనివారం గ్రామంలో 104 వాహనం సేవలు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో కావలి ఆర్డీఓ భక్తవత్సలరెడ్డి, తహశీల్దార్ జయప్రకాష్, ఎంపీడీఓ పరంధామయ్య, రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ రవీంద్రనాయుడు, తెదేపా నాయకులు రవి కుమార్‌చౌదరి, రవీంద్రనాయుడు, మండల అధికారులు పాల్గొన్నారు.

# 2019లో అధికారం మాదే : జనార్ధన్

ఒంగోలు : కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెదేపా విజయంపై జిల్లా తెదేపా అధ్యక్షుడు దామచర్ల జనార్ధన్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019లోనూ రాష్ట్రంలో తెదేపానే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన నంద్యాల ఫలితాలు, ఈ రోజు కాకినాడ ఫలితాలే అందుకు నిదర్శన మన్నారు. జిల్లాలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి పది టీఎంసీల నీటిని అడగ్గా... దానిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిం చారని పేర్కొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో మంత్రి తుమ్మల పర్యటన

ఖమ్మం : రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం నుంచి రెండు రోజల పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించ నున్నట్టు క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. సోమవారం ఉదయం పది గంటలకు టేకులపల్లి మండలం హరిసింగ్ తండాలో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. పదిన్నర గంటలకు ఎర్రాయిగూడెంలో, 11గంటలకు బోడు గ్రామంలో వంతెనల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. 11.30గంటలకు అదే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉప విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం మూడు గంటలకు నేలకొండపల్లి మండలం కోనాయిగూడెం మిషన్‌భగీరథ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన, మూడున్నర గంటలకు అమ్మగూడెంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ, నాలుగు గంటలకు రాజేశ్వరిపురంలో ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 5న ఉదయం పది గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొందిగూడెంలో రోడ్డు నిర్మాణ పనులకు, 11గంటలకు మణుగూరులో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన, 11.30గంటలకు మిట్టగూడెంలో రెండుపడక గదుల ఇళ్లను ఆయన ప్రారంభిస్తారు

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

## రాష్ట్ర స్థాయి ఉత్తమ రైతుగా శ్రీనివాస్



కూసుమంచి : ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం రూపొందించిన పలు వరి రకాలను గత మూడేళ్లుగా క్షేత్ర ప్రదర్శనగా సాగుచేస్తూ.. అధిక దిగుబడులు సాధిస్తున్న కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామానికి చెందిన రైతు దాసరి శ్రీనివాస్ రాష్ట్రంలో ఉత్తమ రైతుగా ఎంపికయ్యారు. ఖమ్మంలోని ఏరువాక కేంద్రం సిఫారసు మేరకు జిల్లా నుంచి శ్రీనివాస్ ఒక్కరే ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆరుగురు రైతులు ఎంపిక కాగా, వారిలో శ్రీనివాస్ ఒకరు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన చిరుసంచుల ప్రదర్శన క్షేత్ర పథకం ద్వారా ఆర్‌ఎంఆర్ 15048 రకం విత్తనాన్ని ప్రదర్శన క్షేత్రంగా తన రెండెకరాల విస్తీర్ణంలో సాగు చేసిన శ్రీనివాస్ ఎకరానికి 40 బస్తాల దిగుమతిని సాధించారు. డబ్ల్యూజీఎల్ 505 రకాన్ని సాగు చేసి అధికదిగుబడులు సాధించారు. ఈ ఏడాది ఎంజీజీ 359 రకం పెసరను సాగు చేసి అధిక దిగుబడిని సాధించారు. తెలంగాణ సోనా మసూరి, జేజీఎల్ 24423 రకం విత్తనం, కోనారం(కేఎన్‌ఎం- 118) రకం, విత్తనాలను క్షేత్ర ప్రదర్శనలుగా సాగు చేస్తూ.. విశ్వవిద్యాలయం రూపొందించిన విత్తనాలను సాగు చేస్తూ అధికదిగుబడులు సాధిస్తున్న నేపథ్యంలో శ్రీనివాస్‌ను ఎంపిక చేశామని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. దీంతోపాటు డ్రమ్‌సీడర్ విధానంతో వరిసాగు, వరస నాటుతో వరిసాగు తదితర ప్రయోగాత్మక సాగు విధానాలను శ్రీనివాస్ ఆచరిస్తుండటంతో ఆయనకు ఈ అవకాశం దక్కింది. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాయలయం ఏర్పడి మూడేళ్లు అయిన సందర్భంగా రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయంలో జరగనున్న వేడుకల్లో శ్రీనివాస్‌కు ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆదిలాబాద్ : కొన్నేళ్లుగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బోధనేతర సిబ్బందిగా 12 ఏళ్లుగా పనిచేస్తున్నా ఇప్పటివరకు ఉద్యోగ భద్రత కల్పించలేదని ఏహెచ్‌పీఎస్ తుడుందెబ్బ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కుడ్మెత తిరుపతి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత్రికేయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేజీబీవీలో పనిచేస్తున్న 4వ తరగతి ఒప్పంద కార్మికులు, ఏఎన్‌ఎంలు, గణాంక సిబ్బంది తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ కస్తూర్బాల సంక్షేమానికి పాటు పడుతున్నా ప్రభుత్వం తమపై కనికరం చూపడం లేదన్నారు. తమను వెంటనే శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని ఒప్పంద కార్మికుడికి నెలకు రూ.15వేలు, ఏఎన్‌ఎం, గణాంక సిబ్బందికి రూ.20 వేలు వేతనాలు చెల్లించాలన్నారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ప్రకటించాలని కోరారు. వేసవి సెలవుల వేతనాన్ని చెల్లించాలని, ఉచిత వైద్యం కోసం ఆరోగ్యపత్రం వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు డి.సంజయ్, మడావి శరత్, నరేందర్ పాల్గొన్నారు.

### జాతీయ మాలల ఐక్య వేదిక జిల్లా కార్యవర్గం నియామకం

మెట్టుగడ్డ : జాతీయ మాలల ఐక్య వేదిక జిల్లా కార్యవర్గ బాధ్యులను ఎన్నుకున్నారు. హైదారాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల బాలనాథం ఆధ్వర్యంలో పలు అంశాలను చర్చించాక కొత్త జిల్లా అధ్యక్షుడిగా చింతల వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కానుగడ్డ యాదయ్యకు నియామక పత్రాలను అందించారు. ఉపాధ్యక్షుడిగా డి.రాములు, డి.కృష్ణయ్య, జి.హన్మంతు, సహాయ కార్యదర్శులుగా సి.వెంకటయ్య, నాగయ్య, రామాంజనేయులు, జి.రాధాకృష్ణ, కె.గోపాల్, అధికార ప్రతినిధిగా సుభాశ్, కోశాధికారిగా కె.బాలయ్య, సభ్యులను ఎన్నుకున్నారు. మాలల సంఘటితానికి కృషి చేయనున్నట్లు నూతన కార్యవర్గాన్ని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు.

## వృథాగా పోయే వర్షపు నీటిపై నివేదికలు

### గిరిజన గ్రామాల్లో పర్యటించిన శిక్షణ ఐఏఎస్ గోపి

ఇంద్రవెల్లి : జిల్లాలోని గిరిజన ప్రాంతంలోని కొండల నుంచి వర్షాకాలంలో ఎంతో వర్షపు నీరు వృథాగా పోతుందని, వృథాగా పోయే నీటిని సద్వినియోగం అయ్యే విధంగా నివేదికలను తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తానని శిక్షణ ఐఏఎస్ డాక్టర్ గోపి అన్నారు. మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన దొడందా, గట్టేపల్లి, టేకిడిగూడ తదితర గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలను తెలుసుకొన్నారు ఈ సందర్భంగా గట్టేపల్లి, టేకడిగూడ గ్రామాల పటేల్ లు కుమ్ర డొంగూర్‌రావు, సిడాం సీతారాం, గ్రామస్థులు కుమ్ర మోహన్‌రావు, జాదవ్ హరి తదితరులు సమస్యలను విన్నవించారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో కురిసే నీటి చుక్క ను నిల్వ చేయుటకు అనువైన స్థలంగా మూడు వాగులు కలిసే చోట ప్రాజెక్టు నిర్మాణం చేస్తే మండల రైతులతో పాటు నార్నూర్, ఆదిలాబాద్ , తదితర మండలాల రైతులకు సాగునీరు అందించ వచ్చునని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రైతుల సమస్యలు తెలుసుకొన్న ఉప పాలనాధికారి మూడు కిలోమీటర్ల కాలినడకన ప్రయాణించి అక్కడికి చేరుకొని ప్రాజెక్టు నిర్మాణం చేసే స్థలాలను పరిశీలించారు. మూడు వాగులు కలిసే స్థలం పక్కన ఉన్న పొటంకప్పి జలపాతాలను వీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ.. నీటి పొదుపు చేయాల్సిన అవసరం ఉందని, అదే విధంగా వ్యవసాయంతో పాటు పాడిపరిశ్రమపై దృషి సారించాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ భానోత్ విద్యాసాగర్, ఆయన మిత్రుడు రేకుల్‌వార్ శుభం, సర్పంచి అనసూయ, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి



మెదక్ : ఉపాధ్యాయురాలికి ప్రసూతి సెలవులు మంజూరు విషయంలో అవినీతిని ప్రోత్సహించిన రామాయంపేట విశ్రాంత ఎంఈవో నర్సింహారెడ్డిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొండల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ముత్యాలు, ప్రధాన కార్యదర్శి సంగయ్యలు జిల్లా విద్యాధికారి సరోజినిదేవిని కోరారు.

వారు డీఈవోను కలిసి వినతిపత్రం అందజేశారు. నిజాంపేట మండలం రాంపూర్ ప్రాథమిక పాఠ శాలలో పని చేసే ఓ ఉపాధ్యాయురాలికి ఇది వరకు ఇద్దరు అమ్మాయిలు ఉండగా, మూడో సంతానం కలగడంతో జీవోకు వ్యతిరేకంగా ఇదివరకు పనిచేసిన ఎంఈవో, సదరు ఉపాధ్యా యురాలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. విశ్రాంత ఎంఈవోపై ఆర్జేడీకి ఫిర్యాదు చేయ నున్నట్లు తెలిపారు. రమేశ్, రాంచంద్రం, హీరాలాల్, రమేశ్, రవీందర్, వెంకటస్వామి, రాజయ్య, రమేశ్, సర్దార్‌హుస్సేన్ పాల్గొన్నారు.

## జాతీయ మాలల ఐక్య వేదిక జిల్లా కార్యవర్గం నియామకం

మెట్టుగడ్డ : జాతీయ మాలల ఐక్య వేదిక జిల్లా కార్యవర్గ బాధ్యులను ఎన్నుకున్నారు. హైదారాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు.

రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల బాలనాథం ఆధ్వర్యంలో పలు అంశాలను చర్చించాక కొత్త జిల్లా అధ్యక్షుడిగా చింతల వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కానుగడ్డ యాదయ్యకు నియామక పత్రాలను అందించారు. ఉపాధ్యక్షుడిగా డి.రాములు, డి.కృష్ణయ్య, జి.హన్మంతు, సహాయ కార్యదర్శులుగా సి.వెంకటయ్య, నాగయ్య, రామాంజనేయులు, జి.రాధాకృష్ణ, కె.గోపాల్, అధికార ప్రతినిధిగా సుభాశ్, కోశాధికారిగా కె.బాలయ్య, సభ్యులను ఎన్నుకున్నారు. మాలల సంఘటితానికి కృషి చేయనున్నట్లు నూతన కార్యవర్గాన్ని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు.

## ఒప్పంద కార్మికుల సమస్యలపై 12న ఆందోళన



ఖమ్మం : కాంట్రాక్టు కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీం తీర్పును అమలు చేయని పాలకుల నిరసన విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 12న ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. రామయ్య తెలిపారు. నగరంలోని రామనర్సయ్య విజ్ఞానకేంద్రంలో అనుబంధ సంఘాలైన మున్సిపల్, హమాలీ, రైల్వే, ఆటో, భవన నిర్మాణ, ఆర్టీసీ, ప్రింటింగ్ ప్రెస్ కార్మికుల సన్నాహక సర్వసభ్య సమావేశం ఎ. రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2లక్షలకు పైగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎ.అశోక్, ఉపాధ్యక్షుడు ఎ. రామారావు, నాయకులు సీహెచ్ విప్లవ్ కుమార్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాల్వల ఆధునికీకరణ పనులు పూర్తిచేస్తాం

రామన్నపేట : నిర్ణీత గడువులోగా ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాదిగాని కాల్వల ఆధునికీకరణ పనులు పూర్తి చేస్తామని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ తెలిపారు. రామన్నపేటలో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్‌లో పనులు ప్రారంభించాలనుకున్న సాగుకు నీరు విడుదల చేయాలన్న రైతుల కోరిక మేరకు క్రాప్ హాలిడేను ఎత్తివేయటం జరిగిందని చెప్పారు. రబీలో పనులు ప్రారంభించి గడువులోగా పూర్తి చేస్తామని చెప్పారు. రామన్నపేట ప్రాంతీయ ఆసుపత్రికి అంబులెన్స్ వాహనంను మంజూరు చేస్తామని చెప్పారు. స్థానిక రైల్వే స్టేషన్‌రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. అర్హత కలిగిన రైతులందరు రైతు కమిటీల ఎన్నికల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెదేపాకు చెందిన మాజీ వార్డు సభ్యుడు కందుల అంజయ్య ఎంపీ సమక్షంలో తెరాసలో చేరారు. సమావేశంలో జడ్పీటీసీ జినుకల వసంత, మండల తెరాస అధ్యక్షుడు గంగుల రాజిరెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, రామిని రమేశ్, బత్తుల క్రిష్ణాగౌడ్, ఎండీ.నాసర్, సాల్వేరు లింగం, గుత్తా నర్సిరెడ్డి, వనం విఠల్, మీర్జా అస్లాంబేగ్ తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినాన్ని నిర్వహిస్తాం

నేరడిగొండ : మండల కేంద్రంలో భాజపా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి బీంరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ నెల 17న గ్రామ గ్రామాన తెలంగాణ విమోచన దినోత్స వాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చే నిధులతో పలు అభివృద్ధి పనులను చేపడుతూ కేంద్ర నిధులివ్వడం లేదనడం విడ్డూరమన్నారు. కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి మాధవరావ్ ఆమ్టే, మండల అధ్యక్షుడు తీగల నవీన్, కార్యదర్శి సోలంకి జితేందర్‌సింగ్, యువమోర్చ అధ్యక్షుడు ఉత్తం సింగ్, గిరిజన మోర్చా అధ్యక్షుడు వసంత్‌రావ్ ధడదితరులు పాల్గొన్నారు.

## 6న ఖమ్మంలో రాష్ట్రస్థాయి అర్చక సదస్సు

ఖమ్మం : అర్చకుల వేతనాల సమస్యపై ప్రభుత్వం నేటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో, భవిష్యత్ కార్యాచరణపై ఈ నెల 6న ఖమ్మంలో రాష్ట్ర స్థాయి అర్చక సదస్సు నిర్వహిస్తున్న జిల్లా అర్చక సంఘం నాయకులు దామలూరి వీరభద్రశర్మ, తోటకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2015 నుంచి అర్చకుల వేతనాల విషయమై ఆందోళన చేపట్టగా ప్రభుత్వం వివిధ రకాల కమిటీలు వేయడం, వాటి నివేదికలు తీసుకున్నప్పటికి నిర్ణయం తీసుకోకపోవడంతో అర్చక కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. దేవాదాయశాఖ నిర్లక్ష్యం కారణంగానే భవిష్యత్‌లో చేపట్టాల్సిన ఆందోళనపై నిర్ణయం తీసుకునేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు వారు పేర్కొన్నారు.

## కులవృత్తులను ఆదుకుంటున్నాం

### -మంత్రి జోగు రామన్న



శాంతినగర్ : తెలంగాణ ప్రభుత్వం కులవృత్తుల వారికి బడ్జెట్‌లో ప్రత్యేకనిధులు కేటాయించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేదిశగా పాలన చేస్తోందని మంత్రి జోగు రామన్న అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటగా తెలంగాణ రాష్ట్రసాధనలో అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. మంత్రి మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం కులవృత్తుల వారికి ప్రత్యేక నిధులను కేటాయించి వారిని అభివృద్ధి చేస్తోందన్నారు. బీసీ కులసంఘంలో అత్యంత వెనుకబడిఉన్న కుమ్మర కులస్థులకు ప్రభుత్వపరంగా ఆర్థికసహాయం అందించి వారిని ఆదుకుంటామన్నారు. రంజన్ల తయారీలో వారికి ప్రభుత్వ పరంగా ఆర్థికసాయాన్ని అందించేందుకు కృషిచేస్తానన్నారు. కుమ్మర కులంలోని పేదలైన అర్హులకు సబ్సిడీరుణాలు అందించి ఆదుకుంటామన్నారు. అనంతరం ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీ కులాలకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రోత్సహిస్తోందన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న బీసీ కులస్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రగతిపథంలో పయనించాలని సూచించారు. అనంతరం కుమ్మరి కులసంఘం జిల్లా అధ్యక్షుడు పోతుగంటి రాములు మాట్లాడుతూ కుమ్మరులు తమ కులవృత్తి అయిన రంజన్లను తయారుచేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. కాని ఇప్పటివరకు ప్రభుత్వపరంగా ఎలాంటి సహాయానికి నోచుకోలేదన్నారు. రంజన్ల తయారీలో రంజన్లను కాల్చే సమయంలో అటవీశాఖ అధికారులు అభ్యంతరం చేస్తున్నారన్నారు. సహజసిద్ధంగా తయారుచేసే తమ రంజన్లను తమనుంచి ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రభుత్వ కార్యాలయాలకు అందించి తమకు ఆర్థిక చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రంగినేనిమనీష, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈర్ల సత్యనారాయణ, కొరెడ్డి పార్థసారథి, నూటెంకి సత్యనారాయణ, కుమ్మరి సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

అత్యంత వెనుకబడిన తరగతుల శాఖ ఛైర్మన్‌ను జిల్లా బీసీ సంఘం నాయకులు కలిసారు. జిల్లాకేంద్రంలోని ఓప్రయివేట్‌లో బసచేసిన ఆయన్ను గౌరవపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. బీసీ కులస్థులపై పరిస్థితిపై ఆయనతో కాసేపు చర్చించారు. కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈర్లసత్యనారాయణ, కొరెడ్డి పార్థసారథి, ఉపాధ్యక్షుడు ప్రమోద్‌ఖత్రీ, అసోసియేట్ అధ్యక్షుడు అన్నదానం జగదీశ్వర్, నాయకులు అంజయ్‌కుమార్, చిక్కాల దత్తు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిల్లికిషన్, పసుల ప్రసాద్, నవీన్‌యాదవ్, జక్కుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మహిళలు ఆత్మ గౌరవంతో జీవించాలి

### స్త్రీశక్తి భవనం ప్రారంభోత్సవ సభలో మంత్రి తుమ్మల



సత్తుపల్లి : దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ఏటా రూ.45 వేల కోట్లు ఖర్చు చేస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లిలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ నిరుపేద మండల మహిళా సమాఖ్య, ఉపాధిహామీ భవనం, రూ.3 కోట్లు వ్యయంతో నిర్మించిన 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన మార్కెట్ కమిటీ గోదాముల నూతన భవనాలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ.. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆడవారు ఆత్మగౌరవంతో జీవించే రోజులు రావాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ ఏడాది దసరా పండుగను పురస్కరించుకొని రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డు కలిగిన కోటి మందికి పైగా నిరుపేద మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో 8 లక్షల మందికి పైగా అందించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు పార్టీ చేపడుతున్న అభివృద్ధి ఫలాలు సక్రమంగా అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఈ క్రమంలో మీ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు సక్రమంగా పని చేస్తున్నారా?.. మీకు అందించాల్సిన పాలు, గుడ్లు ఇస్తున్నారా? లేదా? చేతులెత్తండి.. అని అన్నారు. దీంతో కొద్ది సభా ప్రాంగణం ఉత్కంఠగా మారింది. ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత మాట్లాడుతూ.. మూడేళ్ల తెరాస పాలనలో వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, వివాహితులు, గర్భిణులు, బాలింతలకు అనేక రకాలుగా ఆర్థిక చేయూత నివ్వటం జరిగిందన్నారు. డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయబాబు మాట్లాడుతూ.. పక్క రాష్ట్రాల పాలకులు వచ్చి ఈ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకోవటం ఇక్కడ జరుగుతున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో మురళీధర్‌రావు, ఆర్డీవో కుముదినిసింగ్, ఎంపీపీ జేష్ట అప్పారావు, సహకార సంఘం అధ్యక్షుడు చల్లగుళ్ల కృష్ణయ్య, మార్కెట్ కమిటీ అధికారులు నర్సయ్య, నిరంజన్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, తెరాస నాయకులు పాల్గొన్నారు.

మున్నేరు, ఆకేరు నీళ్ల పాలేరు రిజర్వాయర్‌కు ఏడాది లోగా అందేలా చూడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామా ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి ఆర్‌అండ్‌బీ విశ్రాంత భవనంలో సీతారామా ప్రాజెక్టు పనుల పురోగతి గురించి అధికారులతో సమీక్షించారు. మొత్తం 8 ప్యాకేజీలకు గాను మూడింటిలో పనులు మొదలైనట్లు అధికారి శ్రీనివాసరెడ్డి మంత్రి తుమ్మలకు వివరించారు. ఈ నెలలో మిగిలిన 5 ప్యాకేజీల్లో పనులు చేపడతామని, సీతారామా ప్రాజెక్టు నుంచి వచ్చే 18ఎల్ కాలువ గార్ల వద్ద మున్నేరులోకి చేరుతుందన్నారు. అక్కడ నుంచి ములకలపల్లి, డోర్నకల్, ఖమ్మం గ్రామీణం, కూసుమంచి మండలాల మీదుగా పాలేరు రిజర్వాయర్‌కు నీరు చేరుకునేలా ప్రణాళిక పూర్తయిందన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### మద్ధతు ఉద్దేశాన్ని గ్రహించాలి

మన ప్రయోజనాల పరిరక్షణకు సొంత విధానాలను ఏమేర అనుసరించగలదనేది ప్రధానం. అమెరికా పాకిస్థాన్‌ను దూరంగా పెట్టి, భారత్‌కు మద్దతు ఇవ్వడం పట్ల మన విదేశాంగ మంత్రిత్వ శాఖ హర్షం వెలిబుచ్చింది. కానీ ఈ మద్దతు వెనుక గల ఉద్దేశాన్ని కూడా గ్రహించాలి. భారత్‌ను సైనికంగా అఫ్ఘానిస్థాన్ రొంపిలోకి దింపే ప్రమాదం ఉన్నది. ఇప్పటికే నామమాత్రంగా ఉన్న సైనిక సహకారాన్ని పెంచే విధంగా ఒత్తిడి తేవచ్చు. నాటోయేతర మిత్రపక్షంగా దక్షిణాసియాలో అమెరికా ప్రయోజనాలను కాపాడటం భారత్ బాధ్యతగా మారిపోవచ్చు. అందువల్ల భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రకటించిన దక్షిణాసియా విధానం ప్రచ్ఛన్న యుద్ధానంతరం మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉన్నది. పాకిస్థాన్‌ను ఇరుకున పెట్టి భారత్‌వైపు స్పష్టమైన మొగ్గును ప్రకటించింది. కానీ అఫ్ఘానిస్థాన్ విధానమే ఆశ్చర్యం కలిగిస్తున్నది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో అఫ్ఘానిస్థాన్‌లో సైనిక చర్యకు వ్యతిరేకంగా మాట్లాడారు. ప్రజాభిప్రాయం కూడా అఫ్ఘానిస్థాన్‌లో యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలనే రీతిలో ఉన్నది. కానీ అధికారం చేపట్టిన తరువాత ఇప్పుడు మరింత మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నారు. అఫ్ఘానిస్థాన్ నుంచి నిర్ణీత కాల వ్యవధిలో దళాలను ఉపసంహరించుకోవాలనేది ఇప్పటివరకు అనుసరిస్తున్న విధానం. అది ఎప్పుడు సాధ్యమవుతుందో తెలువదు కానీ, సాధ్యమైనంత తొందరగా ఆ యుద్ధం నుంచి బయటపడాలనే అభిప్రాయమే బలంగా ఉండేది. కానీ ఇప్పుడు ట్రంప్ నిర్ణీత కాల వ్యవధి అంటూ ఏమీ ఉండదని అంటున్నారు. అక్కడి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రంప్ ఈ నిర్ణయానికి రావడానికి కూడా కారణం ఉన్నది. ఇరాక్‌లో మాదిరిగా తమ దళాలను ఉపసంహరించుకుంటే ఆ శూన్యాన్ని ఉగ్రవాద శక్తులు భర్తీ చేస్తాయనే ఆందోళన అమెరికాకు ఉన్నది. కానీ అమెరికా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నది. సంక్షేమ విధానాలు సన్నగిల్లిపోతున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధ వ్యయాన్ని ఎట్లా భర్తీ చేస్తారనేది పెద్ద సమస్య. యుద్ధం మొదలుపెట్టారు కనుక లబ్ధి జరిగే రీతిలో గౌరవంగా బయటపడాలి. కానీ గతంతో పోలిస్తే తాలిబన్లు అఫ్ఘానిస్థాన్ అంతటికీ విస్తరించారు. అటు ఇరాన్ ఇటు చైనా, రష్యా కాచుకొని ఉన్నాయి. ఈ పరిస్థితులలో యుద్ధభారాన్ని మిత్ర పక్షాలపై మోపాలనేది ట్రంప్ ఆలోచనగా కనిపిస్తున్నది. అమెరికాతో భారత్‌కు వాణిజ్య మిగులు ఉన్నది కనుక, అఫ్ఘానిస్థాన్ అభివృద్ధికి తోడ్పడాలని ట్రంప్ పక్కా వ్యాపారి తరహాలో వ్యాఖ్యానించడం గమనార్హం. అఫ్ఘానిస్థాన్ మధ్య ఆసియా, దక్షిణాసియా, పశ్చిమాసియాలో ప్రాబల్యం కాపాడుకోవడానికి కీలకం. కానీ అఫ్ఘానిస్థాన్- పాకిస్థాన్ ప్రాంతం తాలిబన్లు, ఐఎస్ తదితర ఉగ్రవాద వర్గాలకు కేంద్రంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌ను నియంత్రించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నది. మరోవైపు భారత్‌ను మెప్పించడానికి ప్రయత్నిస్తున్నది. కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న హిజ్బుల్ ముజాహిదీన్ సంస్థను ఉగ్రవాద సంస్థగా గుర్తించింది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేద్దామనే ఆకాంక్షను ట్రంప్ వ్యక్తం చేశారు. అఫ్ఘానిస్థాన్ వ్యూహంలో భారత్ కలిసి రావాలని కోరుకుంటున్నది. భారత్ ఇప్పటికే అఫ్ఘానిస్థాన్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టింది. 2001 నుంచి ఇప్పటివరకు మూడు వందల కోట్ల డాలర్ల మేర ఆర్థిక సహాయం అందించింది. రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులతో పాటు పార్లమెంటు భవనాన్ని కూడా నిర్మించి పెట్టింది. ఇకముందు కూడా పునర్నిర్మాణంలో భారత్ తోడ్పాటు ఉంటుంది. కానీ ట్రంప్ ఆశిస్తున్నది అంతకుమించిన సైనిక సహాయం. భారత్ ఇప్పటికే అఫ్ఘానిస్థాన్‌కు నాలుగు సైనిక హెలికాప్టర్లను సమకూర్చింది. భారత్ నుంచి మరింత సైనిక మద్దతు కావాలని అమెరికా సైనిక కమాండర్ జాన్ నికల్సన్ గత ఏడాది కోరారు. కానీ అఫ్ఘానిస్థాన్ యుద్ధం మొదలు పెట్టి పదహారేండ్లు అవుతున్నది. నాటో దేశాలు సైనికంగా, ఆర్థికంగా భారీగా నష్టపోయాయి. అమెరికా, యూరప్ దేశాలలోని ప్రజలు అఫ్ఘానిస్థాన్ పోరాటం పట్ల వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నట్టు తాజా సర్వేలు సూచిస్తున్నాయి. పాకిస్థాన్ ప్రచ్ఛన్న యుద్ధకాలమంతా అమెరికా మిత్రదేశంగా ఉన్నది. భారత్ సోవియెట్ యూనియన్‌తో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నది. ఈ మైత్రి అంతర్జాతీయ రంగంలో బల ప్రదర్శనకు, దౌత్య విధానాలకే పరిమితం కాదు. అమెరికా సూచించిన ఆంతరంగిక, ఆర్థిక విధానాలు పాకిస్థాన్‌ను కల్లోల భరితం చేశాయి. భారత్ సోవియెట్ యూనియన్ వైపు మొగ్గు చూపినప్పటికీ, అలీన విధానాన్ని వదిలిపెట్టలేదు. స్వావలంబన, సంక్షేమ విధానాలను కూడా అనుసరించి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది.

# కిమ్ దేశం మరో అణు పరీక్ష

సియోల్: ఉత్తరకొరియా మరో అణు పరీక్షను నిర్వహించినట్లు దక్షిణ కొరియా ఆదివారం పేర్కొంది. అభివృద్ధి పరచిన హైడ్రోజన్ బాంబును ఉత్తరకొరియా నియంత కిమ్ జాంగ్ ఉన్ పరిశీలించినట్లు ఉత్తరకొరియా మీడియా పేర్కొన్న కొద్ది గంటల్లోపే అణు పరీక్ష జరగడం గమనార్హం.

ఉత్తరకొరియాలోని ఈశాన్య ప్రాంతమైన సున్‌గ్జిబేగమ్‌లో 6.3 తీవ్రతతో పేలుడు సంభవించినట్లు పేర్కొంది. దీంతో ఉత్తరకొరియాల్లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించిందని తెలిపింది. కాగా, ఉత్తరకొరియా అణు పరీక్ష నిర్వహించడంపై జపాన్, దక్షిణ కొరియాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

వీటిని ధృవీకరిస్తూ ఉత్తరకొరియా తాము అణు పరీక్షలు నిర్వహించినట్లు ధృవీకరించింది. ఉత్తరకొరియా ఇప్పటివరకూ నిర్వహించిన అణు పరీక్షల్లో ఇదే అత్యంత శక్తిమంతమైనది. ఉత్తరకొరియా గతేడాది రెండు సార్లు అణు పరీక్షలను నిర్వహించింది. ఇక చైనా ఉత్తర కొరియా అణు పరీక్షను తీవ్రంగా ఖండించింది.

# నితీశ్ తలరాత ఇంతే:లాలూ



పట్నా: కేంద్ర మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ బీజేపీ-మిత్రపక్షాల నడుమ చిచ్చుపెట్టిందా? లేదా? అన్నది తేలటానికి కాస్త సమయం పట్టేలా కనిపిస్తున్నప్పటికీ విపక్షాలు మాత్రం ఆ సందర్భాన్ని వాడేసుకుంటున్నాయి.

ముఖ్యంగా తమతో దోస్తీ కటీఫ్ చేసుకుని మరీ మోదీ వెంట వెళ్లిన నితీశ్‌పై ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సెటైర్లు వేశారు. కావాల్సిన వాళ్లను వదులుకుని ఆయన వారి వెంటపడ్డారు. కనీసం ప్రమాణ స్వీకారానికి కూడా ఆహ్వానించలేదు. అది నితీశ్ తలరాత అంటూ ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లాలూ పేర్కొన్నారు. రెండు బెర్తులు ఇచ్చేందుకు ఎన్డీయే కూటమి ముందుకు వచ్చినప్పటికీ నితీశ్ మూడు పదవులను డిమాండ్ చేశారని ఓ సమాచారం అందుతోంది. అందుకు బీజేపీ నిరాకరించటంతో నితీశ్ అలకబూనారని, అనవ సరంగా ఎన్డీయే కూటమిలో చేరామని బాధపడు తున్నారంటూ రకరకాల వార్తలు వెలువడుతున్నాయి.

ఇక ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం అందకపోవటంపై జేడీ(యూ), శివసేనలు పునర్వ్యవస్థీకరణ బీజేపీకి సంబంధించిందేగానీ ఎన్డీయేది కాదంటూ ఆ పార్టీ నేతలు కేసీ త్యాగి, సంజయ్ రౌతులు పేర్కొనటం విశేషం.

అయితే నాలుగో దశ విస్తరణలో జేడీ(యూ)తోపాటు అన్నాడీఎంకేకు చోటు దక్కవచ్చనే సంకేతాలు ఇప్పటికే అందుతున్నాయి.

# ద్వారక తిరుమలలో చిరుత కలకలం

పశ్చిమగోదావరి: ద్వారకా తిరుమల మండల పరిధిలోని తిరుమనంపాలెం గ్రామంలో చిరుతపులి ప్రజలను ఆందోళనలకు గురిచేస్తోంది. మనుషులు, పశువులపై దాడులకు పాల్పడుతుండటంతో గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారు.

అయితే గ్రామ పరిసరాల్లో చిరుత ఉన్న విషయం దావనంలా వ్యాపించడంతో ఇరుగుపొరుగులు భయం భయంగానే చిరుతను చూసేందుకు గుమిగూడారు.

అయితే గ్రామంలో చిరుత సంచారంపై గ్రామస్తులు అటవీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు.

దీంతో ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ప్రజల ప్రాణాలతో అధికారులు చెలగామాడొద్దంటూ, వెంటనే చిరుతను బంధించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి.

# కోచ్ ఓల్ట్‌మన్స్‌కు ఉద్వాసన

## హాకీ ఇండియా అనూహ్య నిర్ణయం



న్యూఢిల్లీ: భారత హాకీ జట్టు కోచ్ రోలంట్ ఓల్ట్‌మన్స్‌ను హాకీ ఇండియా (హెచ్‌ఐ) ఉన్నపళంగా తప్పించింది. హై పెర్ఫార్మెన్స్, డెవలప్‌మెంట్ కమిటీ సమీక్షా సమావేశం ముగిసిన అనంతరం కోచ్‌ను తప్పిస్తున్నట్లు హెచ్‌ఐ వెల్లడించింది. హాకీ జట్టు ఇంటా బయటా ఆశించిన ఫలితాలు సాధించకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుత హై పెర్ఫార్మెన్స్ డైరెక్టర్ డేవిడ్ జాన్‌కు తాత్కాలిక కోచ్ బాధ్యతలు అప్పగించింది.

పూర్తిస్థాయి కోచ్ నియామకం జరిగే వరకు ఆయన సీనియర్ జట్టు కోచ్‌గా పనిచేస్తారని హెచ్‌ఐ తెలిపింది. హాలెండ్‌కు చెందిన ఓల్ట్‌మన్స్ తొలుత 2013లో హై పెర్ఫార్మెన్స్ డైరెక్టర్‌గా చేరారు. అనంతరం 2015 జూలైలో కోచ్‌గా నియమితులయ్యారు. ఆయన మార్గదర్శనంలోనే చాంపియన్స్ ట్రోఫీలో భారత్ రజతం సాధించింది. జూనియర్ జట్టు ప్రపంచకప్‌లో విజేతగా నిలిచింది. అయితే అజ్లాన్ షా, హాకీ వరల్డ్ లీగ్ సెమీఫైనల్స్ ఈవెంట్లలో భారత్ తమ కన్నా తక్కువ ర్యాంకు ఉన్న మలేసియా, కెనడా జట్ల చేతిలో ఓడటం హెచ్‌ఐ ఉన్నతాధికారులను అసంతృప్తి పరిచింది.

# మహాగణపతి దర్శనానికి పోటెత్తిన భక్తులు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు తరలివస్తున్నారు. నిమజ్జన సమయం సమీపించడంతో పాటు, ఆదివారం కావడంతో భక్తులు భారీగా వస్తున్నారు. దీంతో ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో కోలాహలం నెలకొంది. భక్తులతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడుతోంది.

## కవి సమయం

### సర్వశ్య శరణాగతి

మనసా, వాచా కర్మణా, ఆత్మ శరణాగతి భావంతో
త్రికరణ శుద్ధిగా పరమాత్మ శరణ్యమే
ఆనందమయ జీవితానికి సోపానం
పిపీలికాది పర్యంతం సకల
చరా చర సృష్టికి అభయ హస్త మందించి
కష్టాల కడలి నుండి తప్పించి
శోకతృప్త హృదయాలకు స్వాంతన నందించే
పరమాత్మ కరుణా రస విధానం అపూర్వం
పరమాత్మ నీడలో సాగుతూ
పరమాత్మ పై సమస్త భారము వుంచి
మర్కట కిశోర, భ్రమర కీటక
మార్జాల కిశోర న్యాయాలే భక్తి మార్గంలో
అనుసరించవలసిన విధానాలుగా నిర్వచనం
మనల్ని పరికరములుగా భావించి
సమస్త కర్మ ఫలములను పరమాత్మకు
అర్పించడమే సిసలైన సాధన

...కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం : 90636 22665

## పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : శు.త్రయోదశి ఉ.10-36
శ్రవణం ఉ. 10-36 శ్రవణం ఉ. 10-56 వ.మ.03-09ల 04-50

సోమవారం
04-09-2017

**మేషం** : చిట్స్, ఫైనాన్సు వ్యాపారులకు ఖాతాదారులతో సమస్యలు తప్పవు. ఏ విషయంలోను ఒంటెద్దు పోగడ మంచిది కాదు. మీ శ్రీమతి మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. బేకరి, పండ్ల, స్వీట్ వ్యాపారాలు జోరుగా సాగుతాయి. గృహోపకరణాలు, వాహనం అమర్చుకుంటారు. **వృషభం** : ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. హోటల్, క్యాటిరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఒక వేడుకను ఘనంగా నిర్వహించటానికి యత్నాలు మొదలెడతారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందుతారు. **మిథునం** : ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. నూతన ప్రదేశాలు సందర్శనలు అనూకిలిస్తాయి. వృత్తుల వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి. **కర్కాటకం:** బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటారు. గతంలో పోల్చుకుంటే ప్రస్తుత ఆర్థికస్థితి కొంత మెరుగనిపిస్తుంది. వైద్య రంగాల వారికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు. **సింహం:** స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. సంఘంలో మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కారానికి బాగా శ్రమిస్తారు. అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బందులెదుర్కొంటారు. ఇసుక, క్వారీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వాధికారుల నుంచి వేధింపుల తప్పవు. **కన్య:** రాజకీయ నాయకులు సభ, సమావేశాల్లో పాల్గొంటారు. మనోధైర్యంతో యత్నాలు సాగించాల్సి ఉంటుంది. ఏజెంట్లు, బ్రోకర్లు, వృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అనుకూలిస్తాయి. **తుల:** ఒక స్థిరాస్తి విక్రయించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ధన వ్యయం అధికంగా ఉంటుంది. మార్కెట్ రంగాల వారు టార్కెట్లను సునాయాసంగా పూర్తి చేస్తారు. క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. మీ భావాలు, ఆలోచనలకు మంచి స్ఫూర్తి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లకు చికాకులు అధికమవుతాయి. **వృశ్చికం:** ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒత్తిడి అధికం. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రింటింగ్ రంగాల వారికి మందకొడిగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి సలహా మీకెంతగానో నచ్చుతుంది. పత్రిక, వార్తా సంస్థలలోని వారి ఏమరుపాటుతనం వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. **ధనుస్సు:** ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. స్త్రీలకు షాపింగ్‌లోను, పనివారల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. నిరుద్యోగులు వచ్చిన తాత్కాలిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం శ్రేయస్కరం. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు. **మకరం:** ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. ప్రముఖుల పరిచయాలు, పాత మిత్రుల కలయిక మీ ఉన్నతికి దోహదపడతాయి. ఆదాయానికి సరిపడని ఖర్చు కానవస్తుంది. **కుంభం:** దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళుకువ అవసరం. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఇంజనీరింగ్, మెడికల్, కంప్యూటర్, శాస్త్ర రంగాల వారికి పురోభివృద్ధి. ముఖ్యమైన పర్యటనలలో అవాంతారాలు ఎదురైనా జయం పొందుతారు. సమయాన్ని వృథా చేసే కొలది నష్టాలను ఎదుర్కొంటారు. **మీనం:** వ్యాపారాల్లో నష్టాలు, ఆటంకాలు క్రమేణా అధికమిస్తారు. స్త్రీలపై సన్నిహితులు, చుట్టుపక్కల వారి ప్రభావం అధికంగా ఉంటుంది. వాహనం నిదానంగా నడపటం క్షేమదాయకం.



# విగ్రహారాధన చేయడం వల్ల పొందే అనుగ్రహం

పూజించటానికి చిత్రాలు అవసరమా? కొన్ని మతపరమైన గ్రంథాలు చిత్రాలను పూజించటానికి ఎందుకు వ్యతిరేకించారు? శ్రీమాతా అమృతానందమయి దేవి (అమ్మ) మేము ఎప్పుడు చిత్రాలకు పూజలు చేయలేదు. చిత్రం ద్వారా మేము దేవుణ్ణి పూజిస్తే, ఎలా వ్యాప్తి చెందుతుంది. చిత్రం దేవున్ని సూచిస్తుంది. అది మా మనస్సులలో నిలవటానికి ఒక మార్గం. మేము మా పిల్లలకు చిలుక చిత్రం చూపించి ఇది చిలుక అని చెప్పుతాము. అది పిల్లలు చాలా చిన్నగా ఉన్నప్పుడు అవసరం. వారు పెద్దవారు అయిన తర్వాత, వారికీ పక్షుల గురించి చిత్రాలు అవసరం లేదు. అదేవిధంగా, ప్రారంభంలో, కొన్ని టూల్స్ మనస్సు లోపల మార్చడానికి సహాయంగా అవసరం అవుతాయి. ఒకసారి ఆధ్యాత్మికం ఆచరణ గడిచే కొద్దీ, మనస్సు ఇటువంటి వాటి మీద ఆధారపడకుండా ఒక దిశలో మారటం తెలుసుకుంటాడు. ఒక చిత్రం పైన దృష్టి పెట్టి దిశ మారటం అనేది మనస్సు శిక్షణకు ఒక మంచి మార్గం. అంతేకాక, మేము దేవుడు చిత్రంలో ప్రస్తుతం లేరని చెప్పలేము. దేవుడు జీవము గల మరియు జీవం లేని అన్నింటిలోను వ్యాపించి ఉన్నారు. కాబట్టి దేవుడు చిత్రంలో కూడా ఉన్నారు. చిత్రం ఆరాధనలో అన్ని భౌతిక మరియు జడమైన మానవులలో దేవుని చూడటం ప్రజలకు ఒక మార్గం. ప్రపంచంలో ప్రేమ మరియు సేవ యొక్క వైఖరి పండించటం జరుగుతుంది. మేము ఎవరైనా జాతీయ జెండా లేదా రాజకీయ పార్టీ జెండా మీద ఉమ్మి వేయటానికి అనుమతించము. అది కేవలం ఒక వస్త్రం అయితే కొన్ని రూపాయలు విలువ ఉంటుంది.కానీ ఆ జెండా వస్త్రం ముక్క కాదు, ఆ వస్త్రంకు జెండా హోదా ఇచ్చింది. అందువల్ల అది ఒక గొప్ప ఆదర్శాన్ని సూచిస్తుంది. ఆదర్శం కోసం మా ప్రేమ మరియు గౌరవంతో జెండాకు గౌరవం ఇస్తాం. అదేవిధంగా, ఇక్కడ మనం ఆరాధనలో చూసే చిత్రంలో దేవుడై యున్నాడు. చిత్రంలో మనకు ప్రజ్ఞ యొక్క ప్రతిబింబం పనిచేస్తుంది. మేము చిత్రం ముందు కళ్ళు మూసుకొని ప్రార్థన చేస్తాం. చిత్రంలో దేవుడు ఉండుట వలన మా మనస్సు లోపల తిరుగులేని ప్రజ్ఞ మాకు సహాయపడుతుంది. చిత్రంలో ఆరాధన చేయటానికి వ్యతిరేకించే మతాలు కూడా ఉన్నాయి. నిజానికి, చిత్రానికి ఆరాధన చేయటం ఒక మార్గం లేదా మరొక మార్గంగా ఉన్నాయి. ఒక క్రిస్టియన్ శిలువ పైయేసు రూపంలో పూజిస్తాడు, ఒక ముస్లిం మతం ప్రార్థన కాబా వైపు చేస్తాడు,అవి కూడా చిత్రంలో ఆరాధన చేసే రూపాలు. చిత్రం ఆరాధనలో భక్తునికి ప్రతికూల స్పందనలు ఉన్నాయి. చిత్రం కేవలం జోడించబడుతుంది. దాని వెనుక సూత్రం మాత్రం అర్థం కాదు. ప్రజలు ఆధ్యాత్మికం ఉపన్యాసాలు వింటూ మరియు గ్రంథములను అధ్యయనం చేస్తూ సూత్రం సంగ్రహించడంలో ఎటువంటి సమస్య ఉండదు. మేము మా దేవాలయాలలో ఆధ్యాత్మిక విద్య కోసం ఒక అవకాశం కల్పించే విధంగా ప్రయత్నించాలి.

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# మా కుటుంబాన్ని కుల బహిష్కరణ చేశారు

## న్యాయం చేయాలని బాధితుల మొర

మానాజీపేట : ఆధునిక పోకడలు, సాంకేతికపరంగా దూసుకెళ్తున్న తరుణంలో ఓ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేయడం మండల పరిధిలోని మానాజీపేటలో ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితులు, ఎస్సై చంద్రమౌళి కథనం మేరకు.. గ్రామానికి చెందిన బారన్నబావి పార్వతమ్మ భర్త కొంతకాలం క్రితం మృతిచెందగా ఇద్దరు కుమారులు కృష్ణయ్య, శేషయ్యతో కలిసి జీవనం సాగిస్తున్నారు. మూడునెలల క్రితం ఆమె చిన్న కుమారుడు కృష్ణయ్య వరుసకు అన్నయ్య అయిన బాలయ్యతో గొడవ జరిగింది. ఈ విషయం కులపెద్దల వరకు వెళ్లగా వారు పార్వతమ్మ కుటుంబానికి రూ. 30 వేల జరిమానా విధించారు. చెల్లించకపోతే కుల బహిష్కరణ ఉంటుందని నెల గడువిచ్చి హెచ్చరించి పంపారు. గడవు తీరినా జరిమానా చెల్లించకపోవడంతో కుల బహిష్కరణ చేశారు. కుల సభ్యుల ఇళ్లల్లో జరిగే శుభకార్యాల్లో పాల్గొనకూడదని, ఎవరూ వారితో మాట్లాడకూడదని, తాగునీరు సైతం ఇవ్వకూడదనే షరతులు విధించారు. సుమారు మూడు నెలలుగా ఆ కుటుంబం ఈ శిక్షను భరిస్తున్నారు. అనంతరం పార్వతమ్మ ఇంటివద్దనే ఉండగా.. కుమారులు హైదరాబాద్‌లో కూలీపనులు చేసుకునేందుకు వలసవెళ్లి ఇటీవల గ్రామానికి వచ్చారు. కులసభ్యులతో మాట్లాడాలని ప్రయత్నించినా వారి తీరులో మార్పు కనబడకపోవడంతో ఠాణాలో ఎస్సైకు తమగోడు వినిపించారు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు కులపెద్దలైన సుక్కన్న, రాములు, ఆంజనేయులు, శేషయ్య, రాములు, ఆంజనేయులుపై బాధితులు పార్వతమ్మ, ఆమె పెద్దకుమారుడు శేషయ్య రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారని, కులపెద్దలను



విచారిస్తున్నట్లు ఎస్సై విలేకర్లకు తెలిపారు. ఈ విషయమై వివరాలు కోరగా.. మా కులసంఘం ఆచారం ప్రకారం గొడవలు జరినపుడు నష్టపరిచిన వారికి జరిమానాలు విధించడం, తప్పనిసరి పరిస్థితుల్లో కులబహిష్కరణ చేయడం సాధారణ అంశమే అన్నారు. ఈ ఆచారాన్ని మా తాతల కాలం నుంచి కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇందులో ఎవరికీ బాధగాని, నష్టం గానీ కాకుండా ఇరువురికీ న్యాయం చేయాలని కులపెద్దల తీర్పులుంటాయన్నారు. నష్టపోయిన వారికి న్యాయం జరగాలి. లేదంటే కేసుల పేరుతో కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి భవిష్యత్తును నాశనం చేసుకోకూడదనే భావంతోనే ఈ ఆచారాన్ని తాము కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇదికూడా ఓ రకంగా సామాజిక బాధ్యతగానే భావిస్తున్నామంటున్నారు వారంతా.

# 4న నర్సాపూర్‌కు ఇద్దరు మంత్రుల రాక



నర్సాపూర్: నర్సాపూర్‌లో నిర్మాణం పూర్తయిన వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించేందుకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖల మంత్రి లక్ష్మారెడ్డి, ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి ఈ నెల 4న సోమవారం వస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జడ్పీ అధ్యక్షురాలు రాజమణి, తెరాస ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మురళీయాదవ్‌లు తెలిపారు. నర్సాపూర్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు వంద పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తారని చెప్పారు. 11 గం.లకు స్థానికంగా నిర్మించిన టీఎన్జీవోల భవనం ప్రారంభించి, మధ్యాహ్నం 12 గంటలకు నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం ప్రమాణస్వీకారంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 2గంటలకు కొల్చారంలోని గురుకుల పాఠశాలను ప్రారంభించిన అనంతరం 2.30కు కొల్చారం మండలం పోతంశెట్టిపల్లిలోని విద్యుత్తు ఉపకేంద్రాన్ని, 3కు తుక్కాపూర్ వద్ద మంజీరానదిపై నిర్మించిన వంతెన ప్రారంభిస్తారని తెలిపారు. అక్కడే బహిరంగ సభ ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ రావాల్సి ఉండగా దిల్లీ పర్యటన కారణంగా రాలేకపోయారని చెప్పారు.

నూతనంగా నియామకమైన నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు హంసీబాయి, ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, డైరెక్టర్లు స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జడ్పీ అధ్యక్షురాలు రాజమణిలకు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. తెరాస నాయకులు కిషన్‌రెడ్డి, డీసీసీబీ ఉపాధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి: ఏబీవీపీ

శాంతినగర్ : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మనోజ్‌పవర్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని వారి సంఘభవనంలో తమ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుతామని చెప్పి నేడు మూడున్నర సంవత్సరాలైన దాన్ని అమలుచేయకపోవడం తెలంగాణ ప్రజలందరినీ కించపర్చినట్లు అవుతుందన్నారు. ఆరోజున ఏబీవీపీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలు ఆవిష్కరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కర్ణద్వైత్, సంజు, సచిన్, సాయి, వికాస్‌లు పాల్గొన్నారు.

# 5న జిల్లాకు చేరనున్న తెలంగాణ విమోచన యాత్ర

### 17న కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాక..

కంఠేశ్వర్ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తలపెట్టిన తెలంగాణ విమోచన యాత్ర 5వ తేదీన జిల్లాకేంద్రానికి చేరుకోనున్నట్లు జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి తెలిపారు. భాజపా కార్యాలయంలో యాత్రకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ యాత్రలో భాగంగా ఖిల్లా(పాత జైల్)ను సందర్శించడం జరుగుతోందన్నారు. విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించకపోవటం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టినట్టేనన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించకుండా కొందరు అడ్డుకుంటున్నారని కేసీఆర్ వ్యాఖ్యానించి, ప్రస్తుతం అధికారంలో ఉండి జరపటం లేదన్నారు. అలాగే ఈ నెల 17న జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో జరిగే బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు కల్పన ఠాకుర్, యువమోర్చా అధ్యక్షుడు న్యాలం రాజు, బీసీ యువమోర్చా అధ్యక్షుడు శంకర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు అమృతరెడ్డి, గీతారెడ్డి, సుగుణ, నాంచారి శైలజ, నాగరాజు, స్వామియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయినా భూములిచ్చేది లేదు

### మల్లన్నసాగర్ కాలువ సర్వే అడ్డుకున్న శ్రీగిరిపల్లి రైతులు



గజ్వేల్ : ఉన్న కాసింత భూముల్లో పునాస పంటలేసుకుని బతుకుతున్నం.. ఇప్పుడు ఆ భూములు తీసుకుని కాలువలు తవ్వుతరట.. భూమి మాకు ప్రాణమసొంటింది.. మా ప్రాణం పోయినా భూములిచ్చేది లేదు.. మాకు చెప్పకుండా మా భూముల్లో సర్వేలు చేసుడు బంజేయుండ్రి.. అంటూ మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి కొండపోచమ్మ ప్రాజెక్టుకు నీటిని తరలించే కాలువ నిర్మాణం కోసం సర్వే చేపట్టిన రెవెన్యూ అధికారులను గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి రైతులు అడ్డుకున్నారు. అనంతరం గజ్వేల్-భువనగిరి రోడ్డుపై కుటుంబీకులతో కలిసి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సాగు ఆధారంగా బతుకుతున్న మా భూములు తీసుకుని ప్రభుత్వం మమ్మల్ని ఆగం చేయాలనుకుంటోంది. ఇంతకుముందు వేరో చోట సర్వే చేసి జెండాలు పాతారు. ఇది ఎంతవరకు న్యాయం. మేం సెంటు భూమి కూడా ఇవ్వం. బలవంతంగా గుంజుకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటాం. ప్రభుత్వం భూమి అమ్మితే మాత్రం మార్కెట్ ధరకు విలువ కడుతుంది. అదే రైతుల నుంచి తీసుకునే భూమికి మాత్రం రెవెన్యూ విలువ కడుతోంది. ఇదెక్కడి న్యాయం అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రైతులను సముదాయించి ధర్నా విరమింపజేశారు. ధర్నా అనంతరం మేము పేదళ్లం సార్..మమ్మల్ని ఆగం చేయకండ్రి.. అంటూ కొందరు మహిళా రైతులు గజ్వేల్ తహసీల్దారు కాళ్లపై పడి బోరుమన్నారు.

# చాకరిమెట్లలో భక్తుల సందడి

చాకరిమెట్ల : జిల్లాలో ప్రసిద్ధి చెందిన శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామం చాకరిమెట్లలో వెలిసిన సహకార ఆంజనేయస్వామి ఆలయాన్ని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు సందర్శించారు. భారీగా భక్తులు తరలిరావడంతో సందడి నెలకొంది. ఆలయ పరిసరాల్లో కోలాహలం నెలకొంది. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలతో పాటు సత్యనారాయణస్వామి వ్రత మండపంలో వ్రతపూజలు చేపట్టారు. నర్సాపూర్ కోర్టు న్యాయమూర్తి పవన్‌కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో సార శ్రీనివాస్, ప్రధాన పూజారి దేవదత్త శర్మ, పూజారులు పవన్‌కుమార్ శర్మ, ప్రభురాజ శర్మ, దేవీప్రసాద్ శర్మ, జూనియర్ సహాయకులు శ్రీనివాసాచారి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఎఫ్‌బీవో పరీక్ష దరఖాస్తు గడువు పెంపు

వనపర్తి : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్, హైదరాబాద్ నుంచి ఫారెస్టు బీట్ అధికారుల పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడిందని, తెలంగాణ స్టడీ సర్కిల్‌లో గిరిజన అభ్యర్థులకు సన్నద్ధ శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తు చేసుకునే గడువు పెంచినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంధ్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారని, ఎంపికైన అభ్యర్థుల జాబితాలను ఈనెల 10న ప్రకటిస్తారని, 20 నిజ ధ్రువపత్రాలను పరిశీలించి 21వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభిస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. స్టడీసర్కిల్. సీజీజీ.జీవోవి.ఐఎన్/టీఎస్‌టీడబ్ల్యూ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారి తెలిపారు.

# కళా తపస్వికి కాకతీయ కళాభరణం



నిట్‌క్యాంపస్ : కళలకు కాణాచిగా విరాజిల్లుతున్న ఓరుగల్లులో కళా తపస్విని ఘనంగా సత్కరించారు. దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత, కళాతపస్వి, గొప్ప దర్శకులు కె.విశ్వనాథ్‌ను కళావాహిని-అక్షర గ్రూప్ సంయుక్తంగా నిర్వహించిన కళావాహిని అక్షర అవార్డుల పురస్కారోత్సవంలో భాగంగా ఘనంగా సత్కరించి కాకతీయ కళాభరణం బిరుదును ప్రదానం చేశారు. వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలోని నిట్ ఆడిటోరియంలో అక్షర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మొదట కె.విశ్వనాథ్‌కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశ్వనాథ్‌ను స్పీకర్ మధుసూదనాచారి శాలువ, గజమాలతో సత్కరించారు. అనంతరం కాకతీయ కళాభరణం బిరుదును ప్రదానం చేసి కాకతీయ తోరణంతో కూడిన జ్ఞాపికను అందజేశారు. దర్శకుడు దిల్ రాజును సినీసామ్రాట్ బిరుదుతో సత్కరిం చారు.

పురస్కార గ్రహీత విశ్వనాథ్ మాట్లాడుతూ... తనకు ఇప్పటి వరకు ఎన్నో సత్కారాలు వచ్చాయని, వరంగల్‌లో ఇంతమంది కళాకారుల మధ్య సన్మానం జరగడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఎంతోమంది గొప్ప కళాకారులు వరంగల్‌లో ఉన్నారని, వారు గొప్ప సినిమాలు తీయాలని ఆకాంక్షించారు.

# భర్తను ప్రియుడితో హత్య చేయించిన భార్య

## ఒక్క రోజులోనే హత్య కేసును ఛేదించిన పోలీసులు



దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలోని గుండ్ల చెరువు ప్రాంతంలో జరిగిన యువకుడి దారుణ హత్య కేసును పోలీసులు ఒక్క రోజులోనే ఛేదించారు. అంచనూర్ యువకుడు గెరిగెంటి రాములు(32) గుండ్ల చెరువు ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసిన సంఘటన తెలిసిందే. హత్యకు గురైన రాములు మృతదేహం గుండ్ల చెరువులో లభ్యం కాగా, ఆయన సోదరుడు గంగయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారించారు. వివరాలను కామారెడ్డి సీఐ శ్రీధర్‌కుమార్ వెల్లడించారు. మృతుడు గెరిగెంటి రాములు, అదే గ్రామానికి చెందిన సొనబోయిన శంకర్ వ్యవసాయ బావుల వద్ద గొట్టపు బావులను పైకి తీయటం, దించడం పని చేస్తుంటారు. తరచూ ఆ పని చేసుకుంటూ విందులు వినోదాలు చేసుకుంటారు. శంకర్ తరచూ రాములు ఇంటికి వెళ్లేవాడు. ఈ క్రమంలో రాములు భార్యతో శంకర్ పరిచయం ఏర్పరచుకొని కొంత కాలంగా వివాహేతర సంబంధాన్ని నెరపుతున్నాడు. గెరిగెంటి రాములు-లక్ష్మిలకు ఒక కూతురు హర్షిణి(1) ఉంది. సంసారంలో తరచూ గొడవలు పడుతుండటం, తన వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని ప్రియుడు సొనబోయిన శంకర్‌ను రాములు భార్య గెరిగెంటి లక్ష్మి హత్యకు ప్రేరేపించిందన్నారు. పథకం ప్రకారం శంకర్ గెరిగెంటి రాములును హత్య చేయటానికి మంగళవారం మధ్యాహ్నం విందు పేరిట అంచనూరు నుంచి ద్విచక్ర వాహనంపై గుండ్ల చెరువు వైపునకు తీసుకెళ్లాడు. శంకర్ తమతో పాటు విందు వినోదానికి అదే గ్రామానికి చెందిన దూడ రవిని అక్కడకు రప్పించాడు. సాయంత్రం వరకు మద్యం తాగారు. బాగా తాగడంతో రాములుకు వాంతులు వచ్చాయి. అదే అదునుగా భావించి రాములును చెరువు ఒడ్డుకు పడుకోబెట్టి చుట్టు పక్కల ఉన్న బండ రాళ్లను తెచ్చి తలపై శంకర్ బాదాడు. సహాయకునిగా వచ్చిన దూడ రవి సైతం బండ రాయిని తెచ్చివ్వడంతో పాటు రాయితో మోదాడు.

అనంతరం రాములు గొంతు కోశారు. అనంతరం మృతదేహాన్ని చెరువు వరకు తెచ్చి రాయి కట్టి నీటిలోకి తోసేశారు. చివరకు రాములు గుండ్ల చెరువులో శవమై కనిపించాడు. ఆయన సోదరుడు గంగయ్య పలువురిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు.

ఈ మేరకు సొనబోయిన శంకర్‌ను పట్టుకొని విచారించగా, తానే హత్య చేసినట్లుగా ఒప్పుకున్నాడని తెలిపారు. రాములు భార్యతో తాను వివాహేతర సంబంధం నెరపుతున్నట్లు వెల్లడించాడు. తమకు అడ్డుగా ఉంటున్నాడని మృతుని భార్య లక్ష్మి హత్య చేయాలని ప్రేరేపించటంతోనే ఈ పథకం వేసినట్లు ఒప్పుకున్నాడు. రాములు భార్య లక్ష్మిని విచారించగా తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉంటున్నాడని.. అడ్డు తొలగించుకోవాలని శంకర్‌తో చెప్పానని పేర్కొన్నారు. శంకర్‌కు అదే గ్రామానికి చెందిన దూడ రవి సహకరించినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు సొనబోయిన శంకర్, దూడ రవి, రాములు భార్య లక్ష్మిలను అరెస్టు చేసి రిమాండుకు తరలించామని సీఐ శ్రీధర్‌కుమార్ తెలిపారు. సమావేశంలో ఎస్సై నరేందర్ ఉన్నారు.

# భాజపా విమోచన యాత్రకు ఘనంగా స్వాగతం

### భారీగా తరలివచ్చిన కార్యకర్తలు



పరకాల : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేస్తూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ చేపట్టిన విమోచన యాత్ర వరంగల్ రూరల్ జిల్లా పరకాలకు చేరుకుంది. అనంతరం నిర్వహించిన బహిరంగ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. నేతలకు డప్పు చప్పుళ్లు, టపాసులతో స్వాగతం పలికారు. ర్యాలీగా అమరధామానికి చేరుకుని విమోచన ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరులకు నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లక్ష్మణ్ మాట్లాడారు. విమోచన యాత్రతో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని అన్నారు. 1947 సెప్టెంబరు 2 చరిత్ర పుటల్లో మరవరాని తేదీ అని, జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవడానికి సమరయోధులు వీరోచిత పోరాటం చేశారన్నారు. వారిని రజాకార్లు విచక్షణా రహితంగా కాల్చి చంపారని అన్నారు. పరకాలతోపాటు బైరాన్‌పల్లి వంటి ప్రాంతాల్లో జరిగిన పోరాట చరిత్రను పాలకులు మర్చిపోయారని దుయ్యబట్టారు. రాష్ట్రం ఏర్పడినా ఎలాంటి మార్పు లేకుండా పోయిందని, సీఎం కేసీఆర్ రానున్న రోజుల్లో రాజకీయంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. భాజపా నేత దత్తాత్రేయ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే పరకాలలో జరిగిన పోరాటం గొప్ప మైలురాయిగా నిలిచిందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారన్నారు. నాటి దమనకాండను కళ్లకు కట్టినట్లు చూపుతున్న అమరధామం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన పోరాట చరిత్రను ప్రభుత్వం అన్ని పాఠ్యాంశాల్లో ముద్రించి భావి తరాలకు అందించాలని డిమాండ్ చేశారు. బొగ్గుగని కార్మికులకు 42 శాతం వేతనాలను పెంచామని, రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి సహాయం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. మాజీ ఎంపీ జంగారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిజాం ద్రోహులకు పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. పార్టీ శ్రేణులు లక్ష్మణ్, దత్తాత్రేయను పూలమాలలతో సన్మానించి మెమోంటోలను అందజేశాయి. అంతకుముందు పలువురు సమరయోధులను సన్మానించారు. ఎమ్మెల్యే చింతం రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జయపాల్, ధర్మారావు, బాల్‌రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.విజయచందర్‌రెడ్డి, డాక్టర్ ఎస్.సంతోశ్‌కుమార్, జి.సత్యనారాయణరావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎం.రాజవీరు, జిల్లా ఇన్‌ఛార్జి కె.సుధాకర్, కార్యదర్శి ఆర్పీ.జయంత్‌లాల్, భూపాలపల్లి, అర్బన్ జిల్లాల అధ్యక్షులు పాపయ్య, రావు పద్మ తదితరులు పాల్గొన్నారు. యాత్రను పురస్కరించుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

# పిత్తాశయంలో రాళ్ళు తొలగించే నేచురల్ ఫుడ్స్



ప్రస్తుత రోజులో గాల్ స్టోన్స్(పిత్తాశయంలోరాళ్ళు) ఒక సాధారణ సమస్యగా ఉంది. అదృష్టవశాత్తూ, గాల్ స్టోన్ నివారించుకోవండానికి కొన్ని హోం రెమెడీస్ ఉన్నాయి. ఈ గాల్ బ్లాడర్ అనేది చిన్న అవయం లివర్ కు వెనుకభాగంలో ఉంటుంది. పిత్తాశయం అనేది ఒక సంచి వంటి నిర్మాణం. ఇది కాలేయం కింది భాగంలో ఉంటుంది. ఆహారం అరుగుదలకు ఉపయోగపడే స్రావాలను నిల్వ ఉంచుతుంది. ఇవి కాలేయం నుండి స్రవిస్తాయి. పిత్తాశయంలో రాళ్లు అనేవి కొలెస్ట్రాల్, పిగ్మెంట్స్‌వల్ల ఏర్పడిన ఘనపదార్థాలు. ఇవి సన్నని ఇసుకు రేణువు పరిమాణం నుండి గోల్ఫ్‌బాల్ పరిమాణంలోగానీ, గుండ్రంగాగానీ, నున్నగాగానీ ఉండవచ్చు. వీటికి చికిత్స తీసుకోకపోతే తీవ్ర పరిణా మాలకు దారి తీయవచ్చు. కొన్నిసార్లు ప్రాణాంతకం కావచ్చు. కొన్ని సందర్భాల్లో కొలెస్ట్రాల్, బిలిరుబిన్ మరియు బైల్ సాల్ట్ ల కారణంగా గాల్ బ్లాడర్లో స్టోన్స్ ఏర్పడుతాయి . 80 శాతం గాల్ స్టోన్స్ కొలెస్ట్రాల్ వల్లే ఏర్పడుతాయి. ముఖ్యంగా ఇవి కొద్దిగా ఘనంగా ఏర్పడుతాయి. గాల్ బ్లాడర్ లో ఏర్పడే గాల్ స్టోన్స్ చాలా పెద్దగా లేదా చాలా చిన్నది గాను ఉంటుంది . గాల్ బ్లాడర్ లో ఒక్కసారిగా స్టోన్స్ ఏర్పడినప్పుడు, ఒక్కసారిగా పిత్తప్రవాహాన్ని నిరోధిస్తుంది అలాంటి పరిస్థితుల్లో నొప్పి, కాలేయం లేదా క్లోమపు వాపుకు దారితీస్తుంది. గాల్ బ్లాడర్లో రాళ్ళు ఏర్పడినప్పుడు పొట్ట ఉబ్బరం, తేన్పులు, ఎసిడిటి, అరుగుదల లేకపోవ డం వంటి లక్షణాలతో ఇబ్బందిపడుతున్నారా? అయితే పిత్తాశయంలో రాళ్లు (గాల్‌స్టోన్స్) ఉండవచ్చని అనుమానించవచ్చు. ఎందుకంటే ఈ లక్షణాలు ఉదర సంబంధ వ్యాధికి సంబంధించినవి కావచ్చు. పిత్తాశ యంలో రాళ్లు ఉన్నప్పుడు కనబడే లక్షణాలు కావ చ్చు. ఉదరభాగం కుడివైపు నొప్పి, పొట్ట ఉబ్బరంగా ఉండటం, ముఖ్యంగా కొవ్వు పదార్థాలు ఆహారంలో తీసుకున్నప్పుడు, గాల్‌స్టోన్స్ ఏర్పడినప్పుడు సంభ విస్తుంది. దీనిని వైద్య పరిభాషలో 'కొలి లిథియాసిస్' అని అంటారు. గాల్ బ్లాడర్ లో స్టోన్ ఏర్పడితే, అకస్మాత్ గా నొప్పి ముఖ్యంగా పొట్ట ఉదయం కుడి వైపు, బ్యాక్ పెయిన్, వికారం లేద వాంతులు, కడుపు ఉబ్బరం, అజీర్తీ, చలి వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. =జ్యూా మీ=జు: పిత్తాశయంలో రాళ్ళను సహజంగా తొలగించడం ఎలా ? ఇలాంటి పరిస్థితిలో సరైన జీవనశైలిని మెయింటైన్ చేయకపోతే గాల్ స్టోన్ ఏర్పడే అవకాశం ఉంది. గాల్ స్టోన్ ప్రభావం వల్ల ఊబకాయం, డయాబెటిస్, లివర్ డిసీజ్, గర్భధారణ, సరైన జీవనశైలిపాటించకపోడం ఎక్కువ పాట్ ఉన్న ఆహారాలు తీసుకోవడం, అనీమియా గాల్ స్టోన్ ప్రమాధాన్ని కలిగిస్తుంది. గాల్ స్టోన్స్ నివారించే కొన్ని ఉత్తమ నేచురల్ ఫుడ్స్ ఈ క్రింది విధంగా...

**గాల్స్ స్టోన్స్ ను తొలగించే బెస్ట్ నేచురల్ ఫుడ్స్ పీయర్స్ (బేరి పండ్లు):** పీయర్స్ లో ఉండే పెక్టిన్ అనే కాంపౌడ్ గాల్ స్టోన్ కొలెస్ట్రాల్ ను పాస్ట్ చేసేందుకు సహాయపడుతుంది, కాబట్టి, ఇవి శరీరం నుండి బయటకు నెట్టివేయడానికి గ్రేట్ గా సహాయపడు తుంది. ఇంకా గాల్ స్టోన్ ద్వారా వచ్చే నొప్పిని మరియు ఇతర లక్షణాలను నివారిస్తుంది.

**ఆముదం:** గాల్ స్టోన్ నివారిస్తుంది మరియు గాల్ స్టోన్స్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఆముదం లో యాంటీఇన్ఫ్లమేటరీ లక్షణాలు నొప్పిని తగ్గిస్తాయి. ఆముదంలో వ్యాధినిధోకతను పెంచే శోషరస వ్యవస్థ సానుకూల ప్రభావం కలిగి ఉంటుంది. కాస్ట్రాల్ ఆయిల్ తో మసాజ్ చేస్తే నొప్పి తగ్గించుకోవచ్చు.

**నిమ్మరసం:** నిమ్మరసం సిట్రస్ ఫ్రూట్ గాల్ బ్లాడర్ లో కొవ్వు చేరకుండా సహాయపడుతుంది. దాంతో గాల్ స్టోను ఏర్పడకుండా నివారిస్తుంది. లెమన్ జ్యూస్ ను రోజుకు మూడు సార్లు తీసుకోవచ్చు.

**విటమిన్ సి:** విటమిన్ సి బైల్ యాసిడ్స్, ను కొలెస్టాల్ గా మార్చేందుకు సహాయపడుతుంది. తద్వారా గాల్ స్టోన్ కరిగించబడుతుంది అందుకు మీరు విటమిన్ సి సప్లిమెంట్ లేదా విటమిన్ సి అధికంగా ఉండే ఆరెంజ్, టమోటో వంటి సిట్రస్ పండ్లను ఎక్కువగా తీసుకోవడం వల్ల గాల్ స్టోన్ నొప్పిని తగ్గించుకోవచ్చు.

**పెప్పర్మింట్ టీ:** పుదీనా ఇది బైల్ ఫ్లూను మరియు డైజెస్టివ్ జ్యూస్ ను ఉత్పత్తి చేయడంలో ఉత్తేజ పరుస్తుంది. ఇందులో ఉండే టెర్ఫెన్ అనే కాంపౌడ్ గాల్ స్టోన్ ను చాలా ఎఫెక్టివ్ గా కరిగిస్తుంది. మరియు ఇది కూడా పిత్తాశయ నొప్పి మరియు దుస్సంకోచాలు విశ్రాంతి కలిగించి ఉపశమనానికి సహాయపడుతుంది. ఈ ఆకులను ఉడికించి పిప్పర్ మెంట్ టీ తయారుచేయవచ్చు.

**బీట్ రూట్, పీర్, మరియు ఆపిల్ జ్యూస్:** గాల్ స్టోన్ నివారించుకోవడంలో ఒక ఎఫెక్టివ్ నేచురల్ హోం రెమెడీ. పచ్చి బీట్ రూట్ జ్యూస్, పీర్, మరియు ఆపిల్ జ్యూస్ వంటివి లివర్ ను శుభ్రపరుస్తుంది. గాల్ స్టోన్ నివారిచడానాకి ఈ మూడింటి మిశ్రమంతో జ్యూస్ చేసి త్రాగాలి.

ఫైబర్ రిచ్ ఫుడ్స్ ఫైబర్ అధికంగా ఉండే ఆహారా లను తీసుకుంటే గాల్ స్టోన్ నిర్మాణం తగ్గడానికి సహాయపడుతుందని ఇటీవలి శాస్త్రీయ పరిశోధనల ద్వారా నిర్ధారించబడినది. ఫ్యాట్ ఉన్న ఆహారాలు నివారించడంలో వల్ల గాల్ స్టోన్ ఏర్పడకుండా నివారించవచ్చు. ఫైబర్ ఫుడ్ ప్రేగు ఉద్యమాలకు సహాయపడుతుంది మరియు జీర్ణ క్రియ వ్యవస్థకు సహాయపడుతుంది.




# విటమిన్ 'కె' ఆహారాలు తినడం వల్ల లాభాలు..



**విటమిన్ కె:** ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం విటమిన్ కెను మన రెగ్యులర్ డైట్‌లో తప్పనిసరిగా చేర్చుకోవల్సి ఇక ముఖ్యమైన విటమిన్ ఇది. ఇది కొవ్వులో కరిగే విటమిను. రక్తము గడ్డకట్టు టలో ఉపయోగపడే ఒక ఫేక్టర్. మరియు విటమిన్ కె వల్ల మరో ప్రధానమైనటువంటి పాత్ర ఎముక మరి యు ఇతర కణజాలము లో కొన్ని జీవక్రియలకు సహ కరింస్తుంది మరియు ఎముకలకు మరియు కండరా లకు తగినంత బలాన్ని చేకూర్చుతుంది. మరియు ఇది అన్ని రకాల వ్యాధుల నుండి గుండెను రక్షిస్తుంది. విటమిన్స్ లో చాలా మంది ఈ విటమిన్ కె గురించి మర్చిపోతుంటారు. విటమిన్స్ అనగానే, విటమిన్స్ లో ప్రతి ఒక్క విటమిన్ ఆరోగ్యాన్ని ఉపయోగపడేవని గుర్తించాలి. విటమిన్ కె లో విటమిన్ కె1 , విటమిన్ కె2 అని రెండు రకాలు. విటమిన్ కె1 ని విటమిన్ కెజె (ఫిల్లోక్వినోన్) అని కూడా పులుస్తారు. విటమిన్ కె1- మొక్కలలో తయారవును. అన్ని ఆకుపచ్చని ఆకుకూరలలోను, సోయాబీన్ లలోను లభించును. మానవ చిన్నపేగులలో బాక్టీరియా విటమిన్ కె1 ను విటమిన్ కె2 గా మార్చుతు ఉండును. విటమిన్ కె2 ఎముకల జీవప్రక్రియలో సహాయపడును. విటమిన్-కె కుత్రిమ తయారీ రకాలు లో కె3, కె4, కె5లు ఉన్నాయి. కె1, కె2 విటమిన్లు హానికరము కావు. కుత్రిమ తయారీ విటమిన్లు కె3 కొంతవరకు హానికరమని చెప్పబడుతున్నది. రక్తం గడ్డకట్టకుండా గుండెను కాపాడే విటమిన్ కె ఆరోగ్యకరమైన బోన్స్ కలిగి ఉండాలంటే విటమిన్ కె ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. విటమిక్ కె లోపమున్న వారిలో బోన్ ఫ్రాక్చర్ అయ్యే ప్రమాధం ఎక్కువగా ఉంది. అలాగే ఇది క్యాన్సర్ సెల్స్ వృద్ధి చెందకుండా శరీరానికి కాపాడుతుంది. రీసెంట్ గా విటమిన్ కెను విటమిన్ డిగా గుర్తించడం జరిగింది. ఎందుకంటే విటమిన్ కె మరియు విటమిన్ డి రెండింటిలోనూ ఒకే విధమైన కాంపోనెంట్స్ కలిగి ఉంటాయి. ఆరోగ్యం విషయంలో విటమిన్ డి'ది కూడా ప్రధాన పాత్ర వహిస్తుంది. కాబట్టి విటమిన్ డి పొందాలన్నా, విటమిన్ కె ఆహారాలను మన రెగ్యులర్ డైట్ లో చేర్చుకుంటే మంచి ఫలితం ఉంటుంది. మరి విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలేంటో ఒకసారి చూద్దాం...

**ఆకుకూరలు:** ఆకుకూరల్లో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది. మరియు ఇందులో విటమిన్ ఎ మరియు విటమిన్ సి లు కూడా ఎక్కువగా ఉన్నాయి. ఒక కప్పు ఉడికించిన ఆకుకూరలో 800గ్రాముల విటిమన్ కె ఉంటుంది.

**బ్రొకోలి:** డార్క్ లీఫీ వెజిటేబుల్స్ లో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఒక కప్పు ఉడికించిన బ్రొకోలీలో 220మిల్లీ గ్రాములు విటమిన్ కె ఉంటుం ది.

**కాలే:** కాలే ఒక హెల్తీ ఫుడ్. ఇందులో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది, జీర్ణక్రియను శుభ్రపరుస్తుంది మరియు క్యాన్సర్ ను నివారిస్తుంది. **పార్స్లే:** పార్స్లే ఆరోమాటిక్ వాసన కలిగి ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, సి మరియు కె లు పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆర్థరైటిస్ కు వ్యతిరేకంగా పనిచేస్తుం ది. ఇది గుండె ఆరోగ్యంగా పనిచేయడానికి సహాయ పడుతుంది. **క్యాబేజ్:** క్యాబేజ్ లో విటమిన్ కె, విటమిన్ సి మరియు విటమిన్ బి6 ఉన్నాయి. ఇది కొలెస్ట్రాల్ తగ్గిం చడానికి మరియు క్యాన్సర్ నివారించడానికి సహాయపడుతుంది. **పచ్చిబఠానీలు:** గ్రీన్ పీస్ లో విటమిన్ ఎ, సి, మరియు కె లు పుష్కలంగా ఉన్నాయి. పచ్చిబఠానీల్లో ఫైబర్ అధికంగా ఉంది మరియు ఫ్యాట్ తక్కువ, రెగ్యులర్ బ్లడ్ షుగర్ లెవల్స్ ను గ్రేట్ గా మెయింటైన్ చేస్తుంది మరియు స్టొమక్ క్యాన్సర్ నివారిస్తుంది.

**తులసి:** తులసి ఆకుల్లో కూడా విటమిన్ కె అధికంగా ఉంటుంది.1/4కప్పు తులసి ఆకులో మ్యాంగనీస్, పొటాషియం, కాపర్ పుష్కలంగా ఉంటుంది.

**మస్టర్డ్ గ్రీన్:** మస్టర్డ్ గ్రీన్ ఒక అద్భుతమైన న్యూట్రీషియన్ లీఫీ గ్రీన్ వెజిటేబుల్. ఇది విటమిన్ కె, ఎ మరియు కెరోటిన్స్ అధికంగా ఉన్నాయి. మస్టర్డ్ గ్రీన్ బోన్ యొక్క ఓస్టిరియోఫోసిస్ ను ప్రోత్సహిస్తుంది.

**విటమిన్ కె:** ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం విటమిన్ కెను మన రెగ్యులర్ డైట్‌లో తప్పనిసరిగా చేర్చుకోవల్సి ఇక ముఖ్యమైన విటమిన్ ఇది. ఇది కొవ్వులో కరిగే విటమిను. రక్తము గడ్డకట్టు టలో ఉపయోగపడే ఒక ఫేక్టర్. మరియు విటమిన్ కె వల్ల మరో ప్రధానమైనటువంటి పాత్ర ఎముక మరి యు ఇతర కణజాలము లో కొన్ని జీవక్రియలకు సహ కరింస్తుంది మరియు ఎముకలకు మరియు కండరా లకు తగినంత బలాన్ని చేకూర్చుతుంది. మరియు ఇది అన్ని రకాల వ్యాధుల నుండి గుండెను రక్షిస్తుంది. విటమిన్స్ లో చాలా మంది ఈ విటమిన్ కె గురించి మర్చిపోతుంటారు. విటమిన్స్ అనగానే, విటమిన్స్ లో ప్రతి ఒక్క విటమిన్ ఆరోగ్యాన్ని ఉపయోగపడేవని గుర్తించాలి. విటమిన్ కె లో విటమిన్ కె1 , విటమిన్ కె2 అని రెండు రకాలు. విటమిన్ కె1 ని విటమిన్ కెజె (ఫిల్లోక్వినోన్) అని కూడా పులుస్తారు. విటమిన్ కె1- మొక్కలలో తయారవును. అన్ని ఆకుపచ్చని ఆకుకూరలలోను, సోయాబీన్ లలోను లభించును. మానవ చిన్నపేగులలో బాక్టీరియా విటమిన్ కె1 ను విటమిన్ కె2 గా మార్చుతు ఉండును. విటమిన్ కె2 ఎముకల జీవప్రక్రియలో సహాయపడును. విటమిన్-కె కుత్రిమ తయారీ రకాలు లో కె3, కె4, కె5లు ఉన్నాయి. కె1, కె2 విటమిన్లు హానికరము కావు. కుత్రిమ తయారీ విటమిన్లు కె3 కొంతవరకు హానికరమని చెప్పబడుతున్నది. రక్తం గడ్డకట్టకుండా గుండెను కాపాడే విటమిన్ కె ఆరోగ్యకరమైన బోన్స్ కలిగి ఉండాలంటే విటమిన్ కె ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. విటమిక్ కె లోపమున్న వారిలో బోన్ ఫ్రాక్చర్ అయ్యే ప్రమాధం ఎక్కువగా ఉంది. అలాగే ఇది క్యాన్సర్ సెల్స్ వృద్ధి చెందకుండా శరీరానికి కాపాడుతుంది. రీసెంట్ గా విటమిన్ కెను విటమిన్ డిగా గుర్తించడం జరిగింది. ఎందుకంటే విటమిన్ కె మరియు విటమిన్ డి రెండింటిలోనూ ఒకే విధమైన కాంపోనెంట్స్ కలిగి ఉంటాయి. ఆరోగ్యం విషయంలో విటమిన్ డి'ది కూడా ప్రధాన పాత్ర వహిస్తుంది. కాబట్టి విటమిన్ డి పొందాలన్నా, విటమిన్ కె ఆహారాలను మన రెగ్యులర్ డైట్ లో చేర్చుకుంటే మంచి ఫలితం ఉంటుంది. మరి విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలేంటో ఒకసారి చూద్దాం...

**ఆకుకూరలు:** ఆకుకూరల్లో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది. మరియు ఇందులో విటమిన్ ఎ మరియు విటమిన్ సి లు కూడా ఎక్కువగా ఉన్నాయి. ఒక కప్పు ఉడికించిన ఆకుకూరలో 800గ్రాముల విటిమన్ కె ఉంటుంది.

**బ్రొకోలి:** డార్క్ లీఫీ వెజిటేబుల్స్ లో విటమిన్ కె అధికంగా ఉంటుంది.

ఒక కప్పు ఉడికించిన బ్రొకోలీలో 220మిల్లీ గ్రాములు విటమిన్ కె ఉంటుం ది.

**కాలే:** కాలే ఒక హెల్తీ ఫుడ్. ఇందులో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది, జీర్ణక్రియను శుభ్రపరుస్తుంది మరియు క్యాన్సర్ ను నివారిస్తుంది.

**పార్స్లే:** పార్స్లే ఆరోమాటిక్ వాసన కలిగి ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, సి మరియు కె లు పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆర్థరైటిస్ కు వ్యతిరేకంగా పనిచేస్తుం ది. ఇది గుండె ఆరోగ్యంగా పనిచేయడానికి సహాయ పడుతుంది.

**క్యాబేజ్:** క్యాబేజ్ లో విటమిన్ కె, విటమిన్ సి మరియు విటమిన్ బి6 ఉన్నాయి. ఇది కొలెస్ట్రాల్ తగ్గిం చడానికి మరియు క్యాన్సర్ నివారించడానికి సహాయపడుతుంది.

**పచ్చిబఠానీలు:** గ్రీన్ పీస్ లో విటమిన్ ఎ, సి, మరియు కె లు పుష్కలంగా ఉన్నాయి. పచ్చిబఠానీల్లో ఫైబర్ అధికంగా ఉంది మరియు ఫ్యాట్ తక్కువ, రెగ్యులర్ బ్లడ్ షుగర్ లెవల్స్ ను గ్రేట్ గా మెయింటైన్ చేస్తుంది మరియు స్టొమక్ క్యాన్సర్ నివారిస్తుంది.

**తులసి:** తులసి ఆకుల్లో కూడా విటమిన్ కె అధికంగా ఉంటుంది.1/4కప్పు తులసి ఆకులో మ్యాంగనీస్, పొటాషియం, కాపర్ పుష్కలంగా ఉంటుంది.

**మస్టర్డ్ గ్రీన్:** మస్టర్డ్ గ్రీన్ ఒక అద్భుతమైన న్యూట్రీషియన్ లీఫీ గ్రీన్ వెజిటేబుల్. ఇది విటమిన్ కె, ఎ మరియు కెరోటిన్స్ అధికంగా ఉన్నాయి. మస్టర్డ్ గ్రీన్ బోన్ యొక్క ఓస్టిరియోఫోసిస్ ను ప్రోత్సహిస్తుంది.

# చిన్నారులకు శాపం.. ఆటిజం!

మెడ నిలపటం, పాకటం, తప్పటడుగులు, అత్తతాతలు.. పిల్లల ఎదుగుదల క్రమంలో ప్రతిదీ ఒక పండేగ. వీటిలో ఏదైనా తేడా వచ్చినప్పుడు తల్లిదండ్రులు తేలికగానే గుర్తుపడతారు.. వెంటనే దృష్టిసారిస్తారు కూడా. కానీ ఈ గడపలన్నీ దాటి.. ప్రయాణం బాగానే సాగుతోందనుకుంటున్న తరుణం లో కూడా కొన్ని సమస్యలు ఉండొచ్చు. వీటిని గుర్తిం చటం అంత తేలిక కాదు. వాటిని పట్టుకోవటానికి కాస్త అవగాహన అవసరం. ఇలాంటి సమస్యల్లో ముఖ్యమైనదీ.. ఇప్పటి వరకూ పాశ్చాత్య దేశాల్లోనే ఎక్కువ అనుకుంటున్నదీ... సంపన్న వర్గాల్లోనే ఎక్కువ అనుకుంటున్నదీ.. మన దేశంలోనూ, అన్ని వర్గాల్లోనూ ఎక్కువేనని ఇప్పుడిప్పుడే స్పష్టంగా బయటపడు తున్నదీ... ఆటిజం! ఆటిజం భిన్న విభాగాలకు విస్తరిం చిన ఎదుగుదల సమస్య. దీన్నే పర్వేసి డెవలప్‌మెం టల్ డిసార్డర్స్ అంటారు. వీరందరిలోనూ కొన్ని రకాల లక్షణాలు ప్రత్యేకంగా కన బడతాయి. కొన్ని అంశాల్లో ఎదుగుదల అస్తవ్యస్తమవు తుంది. ముఖ్యంగా మూడు అంశాలను ప్రత్యేకంగా గమనించొచ్చు.

**ఇతరులతో కలవలేకపోతుండటం:** ఆటిజం పిల్లలు తోటి పిల్లలతో ఆడుకోవటానికి అంతగా ఇష్టపడరు. ఒంటరిగా ఆడుకోవటం, ఒంటరిగా గడపటం ఎక్కువ.


**భావవ్యక్తీకరణ లోపం:**

మాటలు రావటం జాప్యం కావచ్చు. వచ్చినా పూర్తిస్థాయిలో ఉండకపోవచ్చు. తమ అవసరాలను తీర్చుకునేందుకు వేలుపట్టుకుని అక్కడి వరకూ తీసుకువెళ్ళటం వంటివి చేస్తుంటారు.

**ప్రవర్తన లోపాలు:**

చేసిందే మళ్లీ మళ్లీ చేస్తుండటం, ఒకపనిని ఎప్పు డు చేసినా తిరిగి అలాగే చెయ్యాలని ప్రయత్నిస్తుం డటం... రోజూ తాము వాడే టాయిలెట్‌నే వాడతామం టారు. రెండోదానిలోకి వెళ్ళనని మొరాయిస్తుంటారు. కొందరు సంతోషం కలిగితే చేతులను కాళ్ళను పైకీ





కిందికీ అదేపనిగా ఆడిస్తారు. మరి కొందరు సూదులు, గుండుపిన్నుల వంటి జేక రకం వస్తువులను సేకరిస్తుంటారు..... ఆటిజం పిల్లల్లో సాధారణంగా ఈ మూడు లక్షణలూ ఉంటాయి. కొందరిలో ఒకటిరెండు మాత్రమే ఎక్కువగా కనబడినా అన్ని లక్షణలూ ఏదో ఒక స్థాయిలో కనబడతాయి. అమెరికా డయాగ్నోస్టిక్ అండ్ స్టాటిస్టికల్ మాన్యువల్‌లో దీన్ని పర్వేసి డెవలప్‌మెంటల్ డిజార్డర్ కింద దీన్ని వర్గీకరించారు. ఈ లక్షణాలు ఆరంభమైన సమయం, తీవ్రత, క్షీణిస్తున్న తీరు తదితర అంశాలను బట్టి దీన్ని ప్రధానంగా 5 రకాలుగా విభజించారు.

**ఆటిస్టిక్ డిజార్డర్:**

ఎక్కువగా కనబడే ఆటిజం సమస్య ఇదే. దీన్ని చైల్డ్‌హుడ్ ఆటిజం అంటారు. ఇది ఆడ పిల్లల్లో కన్నా మగపిల్లల్లో ఎక్కువ. మున్ముందు వివరంగా చూద్దాం.

**రట్స్ డిజార్డర్:**

అరుదైన ఈ రకం ఆడపిల్లల్లో ఎక్కువగా కనబడుతుంది. దీని ప్రత్యేకతేమంటే.. పుట్టిన ఏడాది వరకూ పిల్లలు బాగానే ఉంటారుగానీ తర్వాత లక్షణాలు కనబడటం మొదలవుతుంది.

ఇవి రెండు మూడేళ్ళలోనే వేగంగా తీవ్రమవుతాయి. అప్పటికి వచ్చిన ఒకటిరెండు మాటలు కూడా తిరిగి వెనక్కి వెళ్లిపోతాయి. ఇది ముదిరే రకం (ప్రోగసి డిజార్డర్) కావటం వల్ల కొంతకాలానికి నాడీ సంబంధ సమస్య లూ ఆరంభమవుతాయి. సరిగా నడుము నిలపలేక పోతుండటం వంటివాటితో మొదలై మెల్లగా ఫిట్స్ కూడా వస్తాయి. సాధారణంగా వయసుతో పాటు పెర గాల్సిన తల వీరిలో చిన్నదవుతుంటుంది. చొంగ కారటం, చేతులుకాళ్లు జేక రకంగా ఆడిస్తుండటం, చేతులతో చప్పుళ్లు చేయటం వంటివి కనబడతాయి. యుక్తవయసుకు ముందే సమస్యలు బాగా ముదిరి వీరు బతికిబట్టకట్టటం కూడా కష్టమవుతుంటుంది.

**ఆస్పర్జెర్స్ డిజార్డర్:**

ఇది మగ పిల్లల్లో ఎక్కువ. సాధారణంగా ఆటిజం పిల్లల్లో మాటలు ఆలస్యంగా వస్తుంటాయి. కానీ ఈ రకంలో మాటలు మామూలుగానే ఉంటాయి. నలుగురిలోకి వెళ్ళటం, తెలివి తేటలు కూడా బాగానే ఉంటాయి. కానీ తక్కువగా మాట్లాడతారు. అడిగిన దానికి సమాధానం చెప్పేసి ఆపేస్తారు. శరీరాకృతి భిన్నంగా ఉంటుంది. పొడుగ్గా ఉంటారు. పొడవైన ముంతో పాటు చెవులూ భిన్నంగా ఉంటాయి. మిగతా ఆటిజం పిల్లలతో పోలిస్తే ఇతరులతో బాగానే కలు స్తారు కాబట్టి వీరిలో భాషా నైపుణ్యాలు కాస్త ఎక్కువ గానే అలవడతాయి. కొంతవరకూ బాగానే చదువు తారు. కొన్ని పనుల్లో ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు.

## గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగించే.. ఉత్తమ ఇంటి చిట్కాలు

గొంతు నొప్పితో బాధపడుతున్నట్లైతే వెంటనే మనం ఉప్పు నీటితో మరీ గోరువెచ్చని నీటితో గార్లింగ్ చేస్తుంటాము. ఇది కేవలం సోర్ త్రోట్ (గొంత నొప్పి) నుండి ఉపశమనం కలిగించే హోం రెమెడీ ఇది ఒక్కటే అనుకుంటారు. కానీ గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగించే హోం రెమెడీస్ అనేకం ఉన్నాయి. అవి కూడా. ముఖ్యంగా ఈక్రింది లిస్ట్‌లో తెలిపిన 7 బెస్ట్ నేచురల్ సోర్ థ్రోట్ రెడీస్ ను పరిశీలించండి. ఈ హోం రెమెడీస్ చాలా సింపుల్ గా ఉంటాయి . కానీ చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తాయి.

**గొంతు నొప్పి నుండి**
**తక్షణ ఉపశమనం కలిగించే విటమిన్స్ ఫుడ్స్**

గొంతు నొప్పితో బాధపడే ఈ హోం రెమెడిస్ కంటే మరింత వేగంగా మరే ఇతర మెడిసిన్స్ పనిచేయవు. చాలా ఎఫెక్టివ్ గా వేగంగా గొంతు నొప్పిని నివారిస్తాయి కొన్ని మందులు ప్రస్తుతానికి ఉపశమనం కలిగించినా మాత్రలు నిలిపేస్తే తిరిగి పునరావృతం అవుతుంది. కానీ ఈ హోం రెమెడీస్ ద్వారా గొంతు నొప్పి మరియు ఇన్ఫెక్షన్ నుండి త్వరగా ఉపశమనం కలిగిస్తుంది.

**ఈ జ్యూసులతో జలుబు, గొంతు నొప్పి మటు మాయం**

గార్గిలింగ్ ద్వారా గొంతు నొప్పి, క్రిములను నాశనం చేయవచ్చు. మరియు గొంత నొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. మరి దీంతో పాటు మరొకొన్ని ఎఫెక్టివ్ హోం రెమెడీస్ ఈ క్రింది విధంగా...

**లెమన్ వాటర్:** హోం మేడ్ సోర్ థ్రోట్ హోం రెమెడీ. ఒక గ్లాసు నీళ్ళలో నిమ్మరసం మిక్స్ చేసి బాగా మిక్స్ చేయాలి. ఈ ఆస్ట్రిజెంట్ జ్యూస్ గొంత వాపును తగ్గి స్తుంది మరయిు వైరస్ మరియు బ్యాక్టీరియాను గొంతులో చేరకుండా నిరోధిస్తుంది . అయితే ఎక్కువ నిమ్మరసం వేయకుండా చాలా తక్కువగా మిక్స్ చేసుకోవాలి.

**టమోటో జ్యూస్:** గొంతు నొప్పి నుండి తక్షణం ఉపశమనం పొందాలనుకుంటే, దీన్ని త్రాగవచ్చు. హాట్ వాటర్ మరియు టమోటో జ్యూస్ ను సమంగా తీసుకొని త్రాగాలి. ఇందులో కొద్దిగా పెప్పర్ సాస్ మిక్స్ చేసి త్రాగవచ్చు లేదా గార్గిలింగ్ చేయవచ్చు. ఈ మిశ్రమం గొంతు నొప్పి నివారించడంలో గ్రేట్ గా సహాయపడుతుంది. **అల్లం, తేనె, మరియు లెమన్ వాటర్:** గొంతు నొప్పి నివారించడానికి ఒక ఎఫెక్టివ్ హోం రెమెడీ. ఇది అల్లం మరియు తేనెను వేడి నీటిలో మిక్స్ చేసి గార్గిలింగ్ చేయాలి. ఈ నీటిని నోట్లో పోసుకొని గార్గిలింగ్ చేయడం వల్ల తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.


**పసుపు మరియు వాటర్:** ఇంట్లో పొడి చేసుకొన్న పసుపులో అనేక బ్యూటీ అండ్ హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. పసులో యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. మరియు యాంటీ యాక్సిడెంట్స్ లక్షణాలు అనేక వ్యాధులతో పోరాడే లక్షణాలు కలిగి ఉన్నాయి. కాబట్టి ఒకటీస్పూన్ పసుపు గోరువెచ్చని ఒక గ్లాసు నీళ్ళలో మిక్స్ చేసి గార్గిలింగ్ చేయడం లేదా గోరువెచ్చగా త్రాగడం వల్ల తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. గొంతు నొప్పికి ఇది ఒక బెస్ట్ హోం రెమెడీ.


**లవంగాల టీ:** వేడి నీటిలో ఒక టీస్పూన్ లవంగాలపొడి వేసి బాగా మిక్స్ చేసి నోట్లో పోసుకుని గార్గిలింగ్ చేయాలి. లవంగాల టీలో యాంటీ బ్యాక్టీరి యల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి గొంత నొప్పి నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.

**గ్రీన్ టీ:** బరువు తగ్గిచడంతో పాటు వ్యాధినిరో ధకతను పెంచి మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందించే మ్యాజికల్ టీ గ్రీన్ టీ. గోరువెచ్చని గ్రీన్ టీ గొంత నొప్పి నుండి ఉపశమనం కలిగించడంతో పాటు బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.

**హాట్ సాస్ మరియు వాటర్:** హాట్ సాస్ పేరు వింటే కొద్దిగా భయం వేస్తుంది. కానీ చాలా ఎఫెక్టివ్ గా వెంటనే ఉపశమనం కలిగిస్తుంది. తక్షణ ఉపశమనం పొందడానికి కేయాన్ పెప్పర్ సాస్ ను హాట్ వాటర్లో మిక్స్ చేసి గార్గిలింగ్ చేయడం లేదా గోరువెచ్చగా త్రాగడం వల్ల కూడా వెంటనే ఉపశమనం కలిగిస్తుంది. ఇది నొప్పిని మరియు ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

# చిత్రభాను






## త్రివిక్రమ్ జాదూ ఖాయమట..

బైటికొచ్చి చూస్తె.. టైమేమో త్రీవో క్లాక్.. అంటూ.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులను.. మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ మాయ చేసేస్తున్నాడు. సినిమాపై ఒక్క పాటతోనే.. అంచనాలను విపరీతంగా పెంచేశాడు. యూత్ కు ఐకన్ గా ఉన్న ఒకప్పటి పవన్ ను గుర్తు చేస్తూ.. ఇప్పటికీ పవర్ స్టార్ లో స్టామినా తగ్గలేదని తన పాటతోనే చెప్పేస్తున్నాడు. మొన్న పవర్ స్టార్ బర్త్ డే సందరరేగా.. అనిరుధ్ సోషల్ మీడియాలో రిలీజ్ చేసిన ఈ సాంగ్.. ఇప్పుడు వైరల్ గా మారింది. పాట డిఫరెంట్ గా ఉందే.. అన్న మాట చాలా మంది నుంచి.. ముఖ్యంగా పవన్ ఫ్యాన్స్ నుంచి వినిపిస్తోంది. అనిరుధ్ సాంగ్ ప్రభావం ఎంత ఉందన్నదీ.. సోషల్ మీడియాలో వస్తున్న క్లిక్స్ ను చూస్తే అర్థమైపోతోంది. అలా చూస్తుండగానే.. ఇలా బైటికొచ్చి చూస్తె పాటకు క్లిక్స్ పెరుగుతూ పోతున్నాయి. రెండో రోజు తిరగకముందే.. 20 లక్షల హిట్స్ ను అందుకుని.. ఈ సాంగ్ ఫ్యాన్స్ లో షేకింగ్ వేవ్స్ ను కలిగిస్తోంది.. పాటలో ఉన్న ఫ్రెష్ నెస్.. అభిమానులను విపరీతంగా అలరిస్తోంది. ఇలాంటి పాటలకు.. పవన్ క్యూట్, ఇన్నోసెంట్ ఎక్స్ ప్రెషన్స్ బాగా సూటవుతాయని ఫ్యాన్స్ అంటున్నారు. ఇప్పుడే.. ఇంతలా ఆకట్టుకుంటే.. రేపు విజువల్ పరంగా ఇంకా వండర్ అయ్యే చాన్సెస్ ఉన్నాయని.. అభిమానులు అంచనాలు పెంచేస్తున్నారు. బైటికొచ్చి చూస్తే.. త్రీవో క్లాక్ అంటూ లవర్ బాయ్ పాడుతున్నట్టుగా ఉన్న ఈ పాటను.. పవన్ ఎవరితో పాడబోతున్నాడు? ఎవరితో ఆడబోతున్నాడు? కీర్తి సురేష్ తోనా.. లేదంటే అనూ ఇమాన్యుయేల్ తోనా? ఏమో.. ఎవరితో చేసినా.. పాట మాత్రం అదుర్స్ అనిపించడం ఖాయమని ఫ్యాన్స్ కాన్ఫిడెంట్ గా చెబుతున్నారు. మ్యూజిక్ పరంగా ఫ్రెష్ గా ఉండడమే కాదు.. హీరోయిన్స్ కూడా పవన్ తో ఫస్ట్ టైమ్ చేస్తుండడం.. స్క్రీన్ కు ఇంకా ప్లస్ అవుతుందని అంటున్నారు. ఓవరాల్ గా.. త్రివిక్రమ్ టిపికల్ స్టైల్ ఆఫ్ విజువల్ ఫీస్ట్ ఖాయమని చెప్పేస్తున్నారు.

## అజ్ఞాతంలో అనుష్క!



బాహుబలి సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ తెచ్చుకున్న అమ్మడు అనుష్కను మెగా క్యాంప్ నిరాశ పరిచిందట. చిరంజీవి సరసన 'సైరా నరసింహారెడ్డి'లో నటించాలని అనుకున్న ఆమె వారు సంప్రదించగానే ఓకే చెప్పాలని అనుకుంటుండగా ఆమె లావుగా ఉండేసరికి ఆమె వద్దనుకుని డ్రాప్ అయ్యారని తెలుస్తుంది.

దీంతో ఆ అవకాశం నయనతార తలుపు తట్టినట్టు తెలుస్తున్నది. ప్రభాస్‌తో సాహోకి కూడా అనుష్కనే ఫైనలైజ్ చేసేద్దామని చిత్రబ ృందం అనుకుని కూడా అమ్మడు బొద్దుగా ఉందని కాస్త ఎక్కువ డబ్బిచ్చి శ్రద్ధా కపూర్‌ని పెట్టుకున్నారు. దీనికి కూడా అనుష్క ఫిట్‌నెసే కారణమని ఇలా వచ్చిన ప్రతీ అవకాశం చేజారిపోతుండడంతో ఆమె డీలా పడిపోతుందట. దీంతో బాగా హర్ట్ అయిన అనుష్క బరువు తగ్గడం అనేది సవాల్‌గా తీసుకుని యోగా శిక్షకురాలిగా తన అనుభవాన్ని వాడుకుంటూ, జిమ్‌లో గంటలు కొద్దీ గడుపుతోందట. ఒక పర్సనల్ ట్రెయినర్‌ని కూడా పెట్టుకుని బాగా కష్టపడి షేప్ అయ్యి ఫిక్స్ అయిందట. అందుకే కొంతకాలం ఎవ్వరికీ కనిపించకుండా అజ్ఞాతంలోకి వెళ్లిందని తెలుస్తుంది. తాజాగా హైదరబాద్ నవాబు కులీ కుతుబ్ షా ప్రేమించి పెళ్ళాడిన భాగమతి కథ ఆధారంగా తెరకెక్కిన చరిత్రకాత్మక సినిమా "భాగమతి" టైటిల్ రోల్‌లో అనుష్క నటించింది.


ఈ సినిమా షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకోగా పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉంది. యూవీ క్రియేషన్స్ సంస్థ "భాగమతి" సినిమాని నిర్మిస్తుండగా "పిల్ల జమీందార్" ఫేమ్ అశోక్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కి త్వరలోనే చిత్రన్ని విడుదల చేసేందుకు చిత్రబ ృందం ప్రయత్నాలు మొదలు పెట్టింది.

## రక్తం వచ్చేలా హింసించాడు



బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ మీడియా ముందుకు వచ్చినప్పుడల్లా సంచలన విషయాలు బయట పెడుతున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్ నటుడు ఆదిత్య పంచోలి గురించి షాకింగ్ కామెంట్ చేశారు. 'ది టౌన్ హాల్ విత్ బర్కా దత్' అనే కార్యక్రమంలో పాల్గొన్న కంగనా ఈ సందరరేగా ఆదిత్య పంచోలీ గురించి వెల్లడించింది. తనను అతడు ఎంతో తీవ్రంగా హింసించే వాడని, అపుడు తాను మైనర్ అని, ఏం చేయాలో అర్థం అయ్యేది కాదని తెలిపింది. హ ృతిక్ రోషన్‌తో వివాదం సమయంలో ఆదిత్య పంచోలీ హ ృతిక్ రోషన్‌కు సపోర్టుగా నిలిచాడని, హ ృతిక్ కంటే ఆదిత్య చాలా డేంజర్ అంటూ అతడు తన పట్ల ఎంత హింసాత్మకంగా ప్రవర్తించాడో కంగనా చెప్పుకొచ్చింది. 'ఆదిత్య పంచోలి నా తండ్రి వయసు వ్యక్తి. ఆయన కూతురు కంటే చిన్నదాన్ని. నాకు 17 ఏళ్ల వయసు ఉన్నప్పుడు ఇండస్ట్రీలోకి వచ్చాను. అతడితో కలిసి పని చేస్తున్న సమయంలో ఆదిత్య నన్ను తలపై రక్తం వచ్చేలా కొట్టాడు... అని కంగనా రనౌత్ వెల్లడించింది. ఆదిత్య పంచోలి తనను తీవ్రంగా హింసిస్తుండటంతో ఆయన భార్య జరీనా వాహబ్‌ను ఆశ్రయించాను. కానీ ఆమె నుండి సహాయం అందలేదు. ఆదిత్య ఇంటికి రావడంలేదు. అతడు రాక పోవడంతో తాను చాలా హాయిగా ఉన్నట్లు ఆమె తనతో చెప్పిందని కంగనా వెల్లడించారు. ఆదిత్య పంచోలి గురించి పోలీసులకు కంప్లైంట్ చేద్దామనుకున్నాను. పోలీస్ స్టేషన్ వరకు విషయం వెలితే విషయం తమ ఇంటికి చేరుతుందని.... అలా జరిగితే వారు మళ్లీ నన్ను ఇంటికి తీసుకెళతారు అని భయపడ్డట్లు కంగనా తెలిపారు.

## ఎంత పొగిడినా తక్కువే!



తెలుగు చిత్రసీమలో నూతన ఒరవడికి నాందిపలికి అపూర్వ విజయం దిశగా దూసుకుపోతున్న అర్జున్‌రెడ్డి చిత్రాన్ని అగ్ర హీరో మహేష్‌బాబు ప్రశంసలతో ముంచెత్తారు. సోషల్‌మీడియా ట్విట్టర్ ద్వారా ఆయన చిత్ర బ ృందాన్ని అభినందించారు. ఐదు వరుస ట్వీట్ల ద్వారా చిత్ర నటీనటులు, సాంకేతిక నిపుణుల ప్రతిభను కొనియాడారు. వాస్తవికత, సహజత్వం మేళవించిన పాథ్ బ్రేకింగ్ చిత్రమిది. విజయ్‌దేవరకొండ నటన జీవితకాలం గుర్తుండి పోయేలా వుంది. అతని ప్రతిభను ఎంత పొగిడినా తక్కువే. కథానాయిక శాలినితో పాటు ఇతర నటీనటులందరూ అదుతేమైన అభినయాన్ని కనబరిచారు. దర్శకుడు సందీప్‌రెడ్డి రచన, దర్శకత్వం అత్యుత్తమ ప్రమాణాలతో వుంది. దర్శకుడిగా అతని తొలి చిత్రమిదే అంటే నమ్మశక్యంగా అనిపించలేదు. అర్జున్‌రెడ్డి చిత్ర బ ృందానికి నా శు భాకాంక్షలు అని మహేష్‌బాబు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. వివిధ భాషా చిత్రాల ప్రముఖుల నుంచి కూడా అర్జున్‌రెడ్డి చిత్రానికి ప్రశంసలు లభిస్తున్నాయి.

## అణు పరీక్ష నిర్వహించిన ఉత్తరకొరియా

# 6.3 తీవ్రతతో కంపించిన భూమి



టోక్యో: ఎవరెన్ని హెచ్చరికలు చేస్తున్నా.. ఉత్తరకొరియా పట్టించుకోవడంలేదు సరికదా వరుస క్షిపణి ప్రయోగాలతో మరింత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. తాజాగా ఆదివారం ఉదయం ఉత్తరకొరియా అణు పరీక్ష చేపట్టింది. ఈ విషయాన్ని జపాన్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఉత్తరకొరియా అణు పరీక్ష నిర్వహించడం ఇది ఆరోసారి.

అణు పరీక్షతో ఉత్తర కొరియాలో రిక్టర్ స్కేల్‌పై 6.3 తీవ్రతతో భూప్రకంపనలు సంభవించినట్లు జపాన్ పేర్కొంది. ఇంత తీవ్రతతో భూమి కంపించడంతో ఇప్పటివరకు చేయని రీతిలో అణు ప్రయోగం చేసినట్లు జపాన్ ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రయోగంపై మరికాసేపట్లో కొరియా అధికారిక ప్రకటన చేయనుంది.

ఉత్తర కొరియా నేత కిమ్ జుంగ్ ఉన్ హైడ్రోజన్ బాంబు పక్కన నిలబడి దిగిన ఫొటో బయటికి వచ్చిన నేపథ్యంలో ఈ అణు ప్రయోగం జరగడంగమనార్హం. గత మంగళవారం జపాన్ మీదుగా ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది. ఈ ప్రయోగంపై దక్షిణ కొరియా, జపాన్‌లు తీవ్ర నిరసన వ్యక్తంచేశాయి. ఉ.కొరియా క్షిపణి ప్రయోగాలతో మరింత ఉద్రిక్తతలను పెంచుతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జొకోవిచ్ కు పుత్రికోత్సాహం



బెల్‌గ్రాడ్: ప్రపంచ రెండో ర్యాంకు టెన్నిస్ ఆటగాడు, సెర్బియా స్టార్ నొవాక్ జొకోవిచ్ మరోసారి తండ్రి అయ్యారు. జొకోవిచ్ భార్య జెలెనా శనివారం సాయంత్రం ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఈ మేరకు తల్లి-బిడ్డ క్షేమంగా ఉన్నారంటూ స్థానిక మీడియా స్పష్టం చేసింది. ఆ చిన్నారికి తార అని నామకరణం చేయాలని భావిస్తున్నారు. అంతకుముందు జొకోవిచ్ -జెలెనా జంటకు స్టీఫెన్ అనే రెండేళ్ల కుమారుడు ఉన్న సంగతి తెలిసిందే. మోచేతి గాయం కారణంగా యూఎస్ గ్రాండ్ స్లామ్ కు జొకోవిచ్ దూరమయ్యారు.

ఇప్పటివరకూ 12 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలిచిన జొకోవిచ్.. ఇటీవల జరిగిన వింబుల్డన్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్ నుంచి అర్థాంతరంగా నిష్క్రమించారు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో థామస్ బెర్డిచ్ జరగాల్సిన పోరు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే యూఎస్ ఓపెన్ కు సైతం దూరం కానున్నట్లు జూలై నెలలో జొకోవిచ్ పేర్కొన్నారు.

పూర్తి స్థాయిలో కోలుకున్న తరువాత మాత్రమే మళ్లీ బరిలోకి దిగుతానని జోకర్ స్పష్టం చేశారు.

# గేట్ 2018 నోటిఫికేషన్

న్యూఢిల్లీ : గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్-2018కు ఐఐటీ గువహటి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిలో అర్హత సాధించిన వారికి ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఎస్సీలతోపాటు ఇతర ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ విద్యా సంస్థల్లోని ఇంజినీరింగ్‌లో మాస్టర్స్, డాక్టోరల్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం లభిస్తుంది. దీంతోపాటు ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్‌పీసీఎల్, ఓఎన్‌జీసీ, గెయిల్, సెయిల్ లాంటి నవరత్న, మహారత్న, మినిరత్న కంపెనీల్లో మేనేజ్‌మెంట్ ట్రెయినీ/ ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టుల భర్తీలో ఈ స్కోరుకు ప్రాధాన్యత ఉంటుంది. ఒక్కసారి గేట్‌లో అర్హత సాధిస్తే ఈ స్కోరుకు మూడేళ్ల వరకు వ్యాలిడిటీ ఉంటుంది. ఐఐటీ, ఎన్ఐటీల్లో చేరిన వారికి జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్, అసిస్టెంట్‌షిప్, స్కాలర్‌షిప్ కింద మొదటి రెండేళ్లు రూ.28,000, తర్వాత రెండేళ్లు రూ.32,000 చెల్లిస్తారు. వీటితోపాటు కంటిన్‌జెన్సీ ఫండ్ కూడా అదనంగా అందజేస్తారు.

**గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్)- 2018**

**విభాగాలు:** ఏరోస్పేస్, అగ్రికల్చర్, ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, బయోటెక్నాలజీ, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్, ఎకాలజీ అండ్ ఇవేల్యూషన్, జియాలజీ అండ్ జియోఫిజిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, మ్యాథ్‌మెటిక్స్, మెకానికల్, మైనింగ్, మెటలర్జికల్, పెట్రోలియం, ఫిజిక్స్, ప్రొడక్షన్ అండ్ ఇండస్ట్రియల్, టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ అండ్ ఫైబర్ సైన్స్, ఇంజినీరింగ్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, ఇంజినీరింగ్ మ్యాథ్‌మెటిక్స్, మైక్రోబయాలజీ, ఫుడ్ టెక్నాలజీ, జువాలజీ, సాలిడ్ మెకానిక్స్, ఫ్లూయిడ్ మెకానిక్స్, ఆట్మాస్ఫియరిక్ అండ్ ఓషన్ సైన్సెస్.

విద్యార్హతలు: సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్/ బీఎస్సీ (రిసెర్చ్)/ బీఎస్/ బీఆర్క్/ బీఫార్మసీ/ ఎంఎస్సీ/ ఎంసీఏ/ ఎంఏ/ ఇంటిగ్రేటెడ్ ఎంఈ/ ఎంటెక్ డిగ్రీ ఉండాలి. చివరి ఏడాది లేదా చివరి సెమిస్టర్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 60 శాతం మార్కులు ఉండాలి.

## హుషారెత్తించిన కిర్రాక్ పరుగు



హైదరాబాద్: బుల్లితెర తారలు నగరంలో సందడి చేశారు. కిర్రాక్ కబడ్డీ పోటీలకు ప్రచారం కల్పించడంలో భాగంగా ములుగురోడ్డు కూడలి నుంచి కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం వరకు ఉదయం నిర్వహించిన ర్యాలీలో పలువురు తారలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 1కే పరుగులో కేరింతలు కొడుతూ.. సెల్ఫీలకు ఫోజులిస్తూ నగరవాసులను హుషారెత్తించారు. ఎమ్మెల్యే కొండా సురేఖ, పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు జెండా వూపి పరుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేఖ మాట్లాడుతూ టీవీ, సినిమా కళాకారులను తక్కువగా చూడడం సరికాదని, వారి వృత్తిని గౌరవించాలని చెప్పారు. పరుగులో భాగంగా ఎమ్మెల్యేతో సెల్ఫీలు దిగేందుకు తారలు ఆసక్తిచూపారు. 1కే పరుగులో గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లు, వరంగల్ డివిజన్ పోలీసు అధికారులు, సీనియర్ నటి కవిత, ఈటీవీ జబర్దస్త్ ఫేం అదిరే అభి, చలాకీ చంటి, బుల్లితెర తారలు జ్యోతి, అనూషారెడ్డి, శ్వేత, బాబీ లహరి, శిరీషా, భావన తదితరులు అలరించారు.

## చర్చలతోనే సమస్యలు పరిష్కరించుకోవాలి



హైదరాబాద్: శాంతి చర్చలతోనే ప్రపంచ దేశాలు సమస్యలు పరిష్కరించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సుందరయ్య కళానిలయంలో సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి పరిరక్షణ-సామ్రాజ్యవాద వ్యతిరేక విధానం అనే అంశంపై నిర్వహించిన సతమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. అగ్రరాజ్యమైన అమెరికా, సంపన్నదేశాలు, సంపన్న వ్యాపారులతో జట్టుకట్టి చిన్న దేశాలపై ఆధిపత్యం చలాయిస్తోందన్నారు. అమెరికాకు యుద్ధం వస్తే ప్రపంచమంతా యుద్ధం వచ్చినంత భయానక పరిస్థితులను కల్పిస్తోందన్నారు. జీ-7 దేశాలతో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ చిన్న దేశాల ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తోందన్నారు. ఇరాక్, ఇరాన్‌పై యుద్ధ సమస్యలు సృష్టించి ఆ దేశాల్లోని ఇంధన నిక్షేపాలను కొల్లగొట్టే కుట్రలు చేస్తోందన్నారు. భారత్, పాకిస్థాన్‌కు మధ్య శతృత్వాన్ని అమెరికా పెంచుతోందని ఆరోపించారు. దీన్ని ప్రధాని నరేంద్రమోదీ పట్టించుకోకుండా అమెరికా దేశంలోనే పర్యటిస్తూ ఆ దేశ మెప్పు పొందేందుకు ఆరాటపడుతున్నారని విమర్శించారు. చైనా, భూటాన్ మధ్య రహదారి నిర్మాణ సమస్య తలెత్తితే చైనా, భారత్‌కు యుద్ధం వస్తుందా అనే చర్చ దేశమంతా సాగుతోందన్నారు. అన్ని దేశాల సమస్యలకు మూలకారణమవుతున్న అమెరికా పెట్టుబడి దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డీజీ నరసింహారావు, పార్టీ నగర కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతో పోషకాహారం

గుంటూరు: అన్నానికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలను ఆహారంగా తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి కె.సునీత తెలిపారు. అమరావతి రహదారిలోని ఆ శాఖ రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక కమిషనరు హెచ్.అరుణ్‌కుమార్ అధ్యక్షతన ప్రత్యామ్నాయ ఆహార అలవాట్లు-పోషకాహార పెంపుపై కార్యశాల జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సునీత మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవటంతో అక్కడ బాలలు, మహిళలు ఆరోగ్యవంతులుగా ఉన్నారన్నారు.






# 'ధోనిని ఒత్తిడిలోకి నెట్టకండి'



న్యూఢిల్లీ: భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనికి మాజీ కెప్టెన్, క్యాబ్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ మరోసారి మద్దతుగా నిలిచారు. ప్రస్తుత భారత జట్టులో ధోని చాలా విలువైన ఆటగాడని, దయచేసి అతన్ని ఒత్తిడిలోకి నెట్టే యత్నం చేయొద్దంటూ సెలక్షన్ కమిటీకి గంగూలీ హితవు పలికారు. కీలక సమయాల్లో ఇప్పటికే ఎన్నోసార్లు తనమేటో నిరూపించుకుని జట్టుకు అపూర్వమైన విజయాలు అందించిన ధోనికి 'పరీక్ష' పెట్టవద్దని సెలక్టర్లకు సూచించారు. 'సుదీర్ఘ కాలంగా భారత జట్టులో ధోని కీలక పాత్ర పోషిస్తున్నాడు. మూడొందల వన్డే మ్యాచ్ లు ఆడిన అనుభవం ధోని సొంతం. ధోని కెరీర్ లో ఎన్నో ఘనతల్ని సాధించి పెట్టాడు. శ్రీలంకతో సిరీస్ కు ముందు ధోనిని పరీక్షిస్తున్నాం అంటూ చెప్పడం ఎవరికైనా తగదు. ఆ తరహా ఆటగాళ్లకు పరీక్ష అనేది ఉండదు. ఆ రకంగా చేస్తే వార్ని మరింత ఒత్తిడిలోకి నెట్టినట్లే అవుతుంది. ధోని రికార్డులే అతను ఏమి చేసాడో చెబుతాయి. ధోని వంటి కీలక ఆటగాడి అనుభవాన్ని ఉపయోగించే యత్నం మాత్రమే చేద్దాం'అని గంగూలీ పేర్కొన్నాడు.

## హెయిర్ స్టైల్ నచ్చాలి: గావస్కర్

కొలంబో:శ్రీలంక పర్యటనలో భారత జట్టు ప్రదర్శనపై అభినందనలు కురిపిస్తున్న దిగ్గజ ఆటగాడు సునీల్ గావస్కర్.. బీసీసీఐ సెలక్షన్ కమిటీ తీరుపై మాత్రం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. లంక పర్యటనకు పలువురు కీలక ఆటగాళ్లను పక్కకు పెట్టడంపై గావస్కర్ సెటైర్లు గుప్పించారు.. ఇక్కడ ఆటగాళ్ల ఫామ్ కంటే కూడా వారి హెయిర్ స్టైల్ బాగుంటేనే జట్టులో ఎంపిక చేస్తారేమో అంటూ ఛలోక్తులు విసిరారు.'శ్రీలంక పర్యటనలో పలువురు ప్రధాన ఆటగాళ్లను పరీక్షించాల్సి ఉన్నా వారిని పట్టించుకోలేదు. ఇక్కడ వారి ఫామ్ కంటే కూడా హెయిర్ నచ్చాలేమో. ఎవరైతే వైవిధ్యమైన హెయిర్ స్టైల్ తో ఉంటారో వారినే జట్టులో ఎంపిక చేస్తారేమో. శ్రీలంకతో సిరీస్ కు ఆటగాళ్ల సెలక్షన్ ముగిసిపోయిన అధ్యాయమే. కాకపోతే చాలా మంది ఆటగాళ్లను పరీక్షించాల్సి ఉన్నా కనీసం వారిని ఎంపిక చేయలేదు. జట్టులో ఎంపిక కావాలంటే ఆయా ఆటగాళ్లు ఇక నుంచి భిన్నమైన హెయిర్ స్టైల్ తో కనిపించడం మొదలు పెట్టండి. ఆటగాళ్ల ఫామ్ కంటే కూడా హెయిర్ స్టైల్ ముఖ్యంగా కనిపిస్తుంది'అని ఓ జాతీయ పత్రికకు రాసిన కాలమ్ లో గవాస్కర్ మండిపడ్డారు.

లంక పర్యటనలో హార్దిక్ పాండ్యా భిన్నమైన హెయిర్ స్టైల్ కనిపిస్తున్న సంగతి తెలిసిందే.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com